www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
27.07.2024
సంపుటి:2 సంచిక:283

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

# బ్యారేజ్ కొట్టుకుపోతే బాధ్యత ఎవరిది?

- కాళేశ్వరం కమీషన్ల కోసమే కట్టారు
- రీడిజైన్ తో అంచనాలు పెంచారు
- 35 వేల కోట్ల ప్రాజెక్టును 90 వేల కోట్లు చేశారు
- 90 వేల ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేపోయారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాళేశ్వరం ప్రాజెక్టు గురించి బీఆర్ఎస్ పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం గురించి తెలంగాణ సమాజం నిజాలు తెలుసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

35వేల ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ను రిడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి BRS 94వేల కోట్లు ఖర్చు చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 90వేలకు పైగా ఖర్చు చేసినా కాళేశ్వరం పూర్తి కాలేదు...పూర్తి కావాలంటే 1లక్ష 40వేల కోట్లకు ఖర్చు అవుతుందన్నారు. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు మైంటనేన్స్ కోసం ప్రతి ఏటా 15వేల కోట్లు ఖర్చు అవుతుందని.. ప్రాజెక్టు పూర్తి అయితే అన్ని ఖర్చులు కలిపి ప్రతీ ఏటా 25వేల కోట్లు అవుతుందని రిపోర్టులు బయట పెట్టారు. కేసీఆర్ ప్రభుత్వం ఇరిగేషన్ సెక్టార్ ను సర్వనాశనం చేసిందన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్న BRS వాళ్ళు కాళేశ్వరం ను

..మిగతా 2 లో



## శ్రీశైలం ప్రాజెక్టుకు కొనసాగుతోన్న వరద ప్రవాహం

- ప్రస్తుత నీటి నిల్వ 109 టీఎంసీలు

..మిగతా 2 లో



# కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

- ఆగస్ట్ 2 వరకే మీకు గడువు
- లేదంటే 50 వేల మందితో మోటర్లు ఆన్ చేస్తాం
- కేసీఆర్ మీద కక్షతో ప్రాజెక్టును ఆగం చేయొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



“ ఆగస్ట్ 2 లోపు కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయకుంటే 50 వేల మంది రైతులతో కలిసి మోటార్లను మేమే ఆన్ చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ మీద కక్షతో రైతుల నోట్లో మట్టికొట్టే దుర్మార్గపు ఆలోచన చేయవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకుల బృందం రెండు రోజుల పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గురువారం సాయంత్రం కరీంనగర్ లోని ఎల్ఎండీ ప్రాజెక్ట్ ను బీఆర్ఎస్ బృందం పరిశీలించింది. శుక్రవారం ఉదయం కన్నెపల్లి పంప్ హౌస్ తో పాటు మేడిగడ్డ బ్యారేజ్ ను బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మధ్యలో కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి దర్శించుకున్నారు. అక్కడే గోదావరి నదికి ప్రత్యేక పూజాలు చేశారు. కన్నెపల్లి పంప్ హౌస్ పరిశీలించిన తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాజకీయాల కోసం రైతులను బలి పెట్టవద్దని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. శ్రీరాం సాగర్, ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎల్లంపల్లి లో నీరు లేని కారణంగా రైతుల పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు గోదావరి ఎగువన నీటి కరువు ఉంటే...మేడిగడ్డ వద్ద మాత్రం పదిలక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయన్నారు. ఈ నీటిని సకాలంలో ఎత్తిపోసుకుంటే శ్రీరాంసాగర్, ఎల్ఎండీ, మిడ్ మానేర్, రంగనాయకమ్మ సాగర్, కొండ పోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ జలాశయాలను నింపుకొని నీటి కొరత లేకుండా చేసుకోవచ్చని అన్నారు.

**కేసీఆర్ పై కోపంతోనే..**

కానీ కేసీఆర్ పై కోపం, రాజకీయ కక్ష ల కారణంగానే నీటిని ఈ ప్రభుత్వం ఎత్తిపోయటం లేదని

..మిగతా 2 లో



# కవితకు మళ్లీ నిరాశే..

### లిక్కర్ స్కామ్ కేసులో కస్టడీ పొడిగింపు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత ఇప్పట్లో బయటకు వచ్చే సూచనలు కనిపించడం లేదు. తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఈరోజు (జూలై 26) మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. అటు ఈడీ కేసులో కవిత రిమాండ్‌ను ఈ నెల 31 వరకు న్యాయస్థానం పొడిగించింది. మరోవైపు సీబీఐ కేసులోనూ.. గురువారం (జులై 25) రాత్రి న్యాయమూర్తి కావేరీ బవేజా వాదనలు విన్నారు. సీబీఐ కేసులో కూడా కవిత జ్యుడిషియల్ రిమాండ్‌ను ఆగస్టు 8 వరకు

..మిగతా 2 లో



# ఆగస్ట్‌లో పంచాయతీ ఎన్నికలు

- మరి కొద్దిరోజుల్లోనే నగారా .. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్
- పాత పద్ధతిలోనే రిజర్వేషన్లు .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

ఆగస్ట్ లోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించబోతున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఓ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయబోతున్నట్టు సమాచారం. ఆగస్టు నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. ఈ రోజు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నందున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగష్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల క్రితం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని అధికారులకు సీఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును రేవంత్‌కు అధికారులు వివరించారు. కర్ణాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కులగణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినా వివరాలు ఇంకా బయట పెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని తెలిపారు.



## కేసీఆర్, రేవంత్ ఆలోచనా విధానం ఒకటే జెండాలు మాత్రమే మారాయి

- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి మారడమే మార్పా?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రూ.5 కోట్లకే కొన్నామని రాజగోపాల్ అన్నారు
- కేంద్రం నిధులు వచ్చాయని తేలితే ముక్కు నేలకు రాయాలి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

..మిగతా 2 లో



# ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తాం

- చరిత్ర నుంచి పాకిస్థాన్ గుణపాఠం నేర్చుకోలేదు
- 25వ విజయ దివస్.. కార్గిల్ గడ్డ నుంచి పాక్‌కు మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

చరిత్ర నుంచి పాకిస్థాన్ ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. కార్గిల్ 25వ విజయ దివస్‌ను పురస్కరించుకుని ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. అనంతరం ఆనాటి యుద్ధంలో అమరులు అయిన కుటుంబాలతో ప్రధాని ముచ్చటించారు. తర్వాత షిన్‌కున్ లా సొరంగ పనుల ప్రాజక్టును ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శమన్నారు. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారని ప్రధాని అన్నారు. శాంతి కోసం భారత్ తపిస్తే పాకిస్థాన్ తన నిజ స్వభావాన్ని చూపిందని దుయ్యబట్టారు. కార్గిల్‌లో యుద్ధం మాత్రమే గెలవలేదని భారత్ సత్తా, సామర్థ్యాన్ని చాటామని చెప్పారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి (పాక్ సైన్యాన్ని ఉద్దేశిస్తూ) నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి శత్రువులకు తగిన జవాబిస్తాయి" అని మోదీ పాక్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు

# బీఆర్ఎస్, బీజేపీలో విలీనం కావటం ఖాయం

“ బీఆర్ఎస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నూటికి నూరు శాతం బీఆర్ఎస్, బీజేపీలో విలీనం కావటం ఖాయమని జోస్యం చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేస్తే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎందుకు స్పందించలేదని మంత్రి ప్రశ్నించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని నిరసిస్తూ శుక్రవారం జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు బహిష్కరిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి చెప్పారు.

- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు లు ఎందుకు స్పందించట్లేదు
- రాష్ట్ర బడ్జెట్ లో రుణ మాఫీకి 31 వేలకోట్లు
- దొనకల్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన
- కాంగ్రెస్ ది రైతు పక్షపాతి ప్రభుత్వం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నల్గొండ జిల్లాలో పర్యటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దొనకల్ గ్రామంలో రూ.3కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. నల్గొండలో నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.72,659 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రుణ మాఫీకి 31 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపించిందని మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితి

..మిగతా 2 లో

## పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణంపై విద్యుత్ శాఖ ఫోకస్

- అక్టోబర్ నాటికి యాదాద్రి ప్లాంట్ స్టేజ్ పూర్తి చేయాలని యోచన
- విద్యుత్ అధికారులతో ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రోనాల్డ్ రోస్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

విద్యుత్ రంగంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణంపై విద్యుత్ శాఖ అధికారులు దృష్టిసారిస్తున్నారు. హైదరాబాద్ లోని జెక్కో కార్యాలయంలో సంస్థ సీఎండీ రోనాల్డ్ రోస్ సమీక్ష నిర్వహించారు. భూపాలపల్లి థర్మల్ పవర్ ప్లాంటత్ నిర్మాణంతో పాటు

..మిగతా 2 లో



# కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ విమర్శించారు. పైన నుంచి నీళ్లు వచ్చే పరిస్థితి లేదని ఇప్పుడు నీటిని ఎత్తిపోయకుంటే వానాకాలం పంట కూడా ఎండిపోయే పరిస్థితి ఉంటుందన్నారు. గతేడాది తమ ప్రభుత్వం సకాలంలో నీటి ఎత్తిపోసి ఎల్ఎండీ, మిడ్ మానేర్ సహా రంగనాయకమ్మ, మల్లన్న సాగర్ వరకు నీటిని తరలించిందని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం రైతుల పంటలు ఎండిపోయిన సరే కేసీఆర్ కు పేరు రావద్దన్న దురుద్దేశంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గత డిసెంబర్ జనవరిలో కూడా రైతులకు నీళ్లు ఇవ్వాలని కోరితే రాజకీయ ప్రయోజనం కోసం రైతుల పంటలను ఎండబెట్టారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) పేరుతో ఒక్కరోజులోనే నివేదిక ఇచ్చి మేడిగడ్డకు ఏదో జరిగిపోయినట్లు ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అటు కాంగ్రెస్ కూడా కాళేశ్వరంలో లక్ష కోట్లు గంగపాలు అంటూ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. మొత్తానికి మీరు చేసిన కుట్రలతో కేసీఆర్ ను గద్దె దించారని ఇంకా రాజకీయాలెందుకని కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పుడు కూడా సుందిళ్ల, అన్నారంలో ఏదో ప్రమాదం అంటూ ఎన్డీఎస్ఏ పేరుతో సాకులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుందిళ్ల, అన్నారంలో డ్రౌటింగ్ పనులు ఆపరేషన్ అండ్ మెయింటెన్స్ లో భాగమేనని అధికారులు చెప్పారన్నారు. బ్రహ్మండంగా నీటి ఎత్తిపోసుకునేందుకు అవకాశం ఉందని ఒక్క ప్రభుత్వం నిర్ణయం కోసమే ఎదురుచూస్తున్నామని అధికారులు చెబుతున్నారని కేటీఆర్ అన్నారు.

కాళేశ్వరంపై కేసీఆర్ మీద చేసిన తప్పుడు ప్రచారాలు గోదావరి ప్రవాహంలో కొట్టుకుపోయాయని కేటీఆర్ అన్నారు. బంగారు పళ్లెంలో పంచభక్ష పరమాన్నాలు వడ్డించి పెట్టినట్లు కేసీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్ట్ ను మీకు సిద్ధం చేసి ఇచ్చారన్నారు. దాన్ని కూడా వాడుకోలేని దౌర్భగ్యపు పరిస్థితి లో ఈ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. తెలంగాణలో కరువు అనే పదమే ఉండకుండా చేసేందుకే కాళేశ్వరం లాంటి ప్రతిష్టాత్మకమైన బహుళార్థక ప్రాజెక్ట్ ను కేసీఆర్ తన సంకల్ప బలంతో పూర్తి చేశారని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు కామధేనువు, కల్పతరువని చెప్పారు. గతంలో కాళేశ్వరం విషయంలో కేసీఆర్ ను బద్నాం చేశాం. ఇప్పుడు పంప్ లు ఆన్ చేస్తే కేసీఆర్ పై మనం చేసిన ప్రచారం తప్పని తేలుతుందని కాంగ్రెస్ నేతలు తేలు కుట్టిన దొంగల్లా సైలెంట్ అయిపోయారన్నారు'' అని కేటీఆర్ హెచ్చరించారు.

# బ్యారేజ్ కొట్టుకుపోతే బాధ్యత ఎవరిది?

మొదటిపేజీ తరువాయి



పిక్నిక్ స్పాట్ చేశారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మెడిగడ్డ గుండెకాయ అన్నారు. కాళేశ్వరం కట్టినప్పుడు BRS కేసీఆర్ అధికారంలో ఉంది ...అది కుంగినప్పుడు కూడా కేసీఆర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నారన్నారు. లకాళేశ్వరంను సర్వనాశనం చేసి మళ్ళీ ఇప్పుడు BRS దొంగనాటకాలు ఆడుతోందనన్నారు. నీళ్లు ఎత్తిపోయారని అంటున్నారని.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో NDSA సూచనల మేరకు ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

బ్యారేజిలో నీళ్లు వదలాలి చెప్పింది కాబట్టే మేము గేట్లు ఎత్తి పెట్టామని.. మేడిగడ్డ వద్ద నీళ్లు స్టోరేజ్ చేస్తే గోదావరి పరివాక ప్రాంతాలు మునుగుతాయన్నారు. కేటీఆర్ కంటే NDSA కు తెలివి ఎక్కువ ఉంది అనుకుంటున్నామని.. సెటైర్ వేశారు. మీరే నాశనం చేసి...మళ్ళీ మీరే పంప్ లను ఆన్ చేస్తా అనడం విడ్డూరమని..

ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు ను అపరేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నామని.. ఎల్లంపల్లి వద్ద రెండు మూడు రోజుల్లో పంపింగ్ మొదలు పెడతామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. అన్నారం 11 మీటర్ల వద్ద పంపింగ్ స్టార్ట్ చేద్దాం అనుకున్నాం కానీ.. అన్నారం బ్యారేజి వద్ద 5 మిటర్లకే బుంగలు పడిందన్నారు. మా ప్రభుత్వం NDSA సూచనల మేరకు మూడు బ్యారేజీల నుంచి నీళ్లను వదిలేయాలని నిర్ణయించామని స్పష్టం చేశారు.

మేడిగడ్డ పర్యటనకు వెళ్లిన కేటీఆర్ ఆగస్ట్ 2 లోపు కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయకుంటే 50 వేల మంది రైతులతో కలిసి మోటార్లను మేమే ఆన్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ మీద కక్షతో రైతుల నోట్లో మట్టికొట్టే దుర్మార్గపు ఆలోచన చేయవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. పది లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయన్నారు. ఈ నీటిని సకాలంలో ఎత్తిపోసుకుంటే శ్రీరాంసాగర్, ఎల్ఎండీ, మిడ్ మానేర్, రంగనాయకమ్మ సాగర్, కొండ పోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ జలాశయాలను నింపుకొని నీటి కొరత లేకుండా చేసుకోవచ్చని అన్నారు. దీనిపైనే ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు.



# మంత్రి కొండా సురేఖను కలిసిన రేణు దేశాయ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ప్రముఖ నటి, భగవద్గీత ఫౌండేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ చీఫ్ అడ్వైజర్ రేణు దేశాయ్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. పర్యావరణం, వన్యప్రాణుల సంక్షేమం, ఆధ్యాత్మిక రంగాలపై ఇరువురు చర్చించారు. భగవద్గీత ఫౌండేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే ప్రప్రథమంగా నెలకొల్పనున్న గీతా విశ్వవిద్యాలయానికి సంబంధించిన వివరాలను రేణు దేశాయ్ మంత్రి కొండా సురేఖకు వివరించారు. తన ఇంటికి వచ్చిన రేణు దేశాయ్‌ను మంత్రి సురేఖ నూతన వస్త్రాలు, పండ్లు, పసుపు కుంకుమలతో సత్కరించారు. మంత్రి సురేఖ కుమార్తె కొండా సుస్మిత పటేల్ ప్రత్యేకంగా తెప్పించిన గొలుసును రేణు దేశాయ్‌కు మంత్రి సురేఖ అలంకరించారు. కొండా కుటుంబం తనను ఆదరించిన తీరు పట్ల రేణు దేశాయ్ ఆనందం వ్యక్తం చేశారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు కొనసాగుతోన్న వరద ప్రవాహం

- ప్రస్తుత నీటి నిల్వ 109 టీఎంసీలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
కర్ణాటక, మహారాష్ట్రతోపాటు, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో కృష్ణమ్మ ఉప్పొంగి ప్రవహిస్తున్నది. ఆల్మట్టి, నారాయణపూర్, తుంగభద్ర ప్రాజెక్టులు ఇప్పటికే నిండిపోగా, దిగువకు వరదను విడుదల చేస్తున్నారు. దీంతో జూరాలకు, అక్కడి నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. జూరాలతో పాటు సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 2.58 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయ పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 109 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది.దిగువన ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 45,236 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం నుంచి విడుదల చేస్తున్నారు. దీంతో దిగువన ఉన్న ప్రజలను, జాలర్లను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రవాహన్ని దృష్టిలో ఉంచుకుని, అప్రమత్తంగా ఉండాలన్నారు.





# బీఆర్ఎస్, బీజేపీలో విలీనం కావటం ఖాయం

మొదటిపేజీ తరువాయి



పార్టీ త్వరలో బీజేపీలో విలీనం అవుతుందన్నారు. నల్గొండ నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవనాన్ని ఆగస్టు చివరి నాటికి పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రారంభిస్తామని కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం గవర్నమెంట్ ప్రధాన ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు, ప్రొఫెసర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని గత ఆరు నెలల నుంచి వైద్య కళాశాల పనులను వేగవంతం చేశామని చెప్పారు. నర్సింగ్ కళాశాలను సైతం ఇదే క్యాంపస్ లో నిర్మించనున్నట్లు మంత్రి చెప్పారు. నల్గొండ పట్టణంతోపాటు, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటమే తన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని అనడానికి రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 72,659 కోట్ల రూపాయలు కేటాయించడమే నిదర్శనమని మంత్రి అన్నారు. 30 సంవత్సరాలు చట్టసభల్లో ఉన్నానని, ఎప్పుడు ఇంత మంచి బడ్జెట్ ను ప్రవేశపెట్టడం చూడలేదని అన్నారు .2 లక్షల 91 వేల191 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను తీసుకువచ్చిందని, ఇందులో కేవలం వ్యవసాయ రంగానికి 72,659 కోట్లు కేటాయించడం జరిగిందని, ఇందులో భాగంగా 31 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీకి కేటాయించామని, నీటిపారుదల రంగానికి 22 వేల కోట్ల రూపాయలు కేటాయించామని, దక్షిణ తెలంగాణలోని ఎస్ఎల్ బీసీ, శివన్నగూడెం, బ్రాహ్మణ వెల్లెముల, పాలమూరు రంగారెడ్డి, సీతారామ ఒంటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని తెలిపారు. ఇవన్నీ తమది రైతు ప్రభుత్వం అని చెప్పడానికి నిదర్శనాలని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధికి 29వేల కోట్లు కేటాయించామని, రోడ్లు భవనాల కు 7315 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చేయి చూపించినప్పటికీ 37 వేల కోట్ల రూపాయలు ఇందిరమ్మ 6 గ్యారంటీలకు అమలు చేస్తూ, ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు ఇస్తున్నామని, అలాగే గత ప్రభుత్వం చేసిన అప్పులలో ఇప్పటివరకు 46వేల 200 కోట్ల రూపాయలు అప్పులు, వడ్డీ చెల్లించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు 75577 కోట్ల రూపాయలతో మిగులు రాష్ట్రంగా ఉండేదని, కానీ తాము అధికారంలోకి వచ్చే నాటికి ఆరు లక్షల 71 వేల 351 కోట్లు అప్పులతో రాష్ట్రాన్ని మాకు ఇచ్చారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవసరం లేకుండా మూడు లిఫ్టులను ఏర్పాటు చేశారని అన్నారు. రైతు కూలీలకు ఇచ్చే 12,000 రూపాయల ను త్వరలోనే అమలు చేస్తామని, ఏ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 72,000 కోట్లు కేటాయించలేదని, దేశ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. పది రోజుల్లో బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ట్రయల్ రన్ నిర్వహిస్తున్నామని, డిసెంబర్ లోపు కాలువలను పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. ఎస్ఎల్ బీసీ సొరంగం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అమెరికా నుండి కొత్త మిషను తెప్పించనున్నామని, ఎస్ ఎల్ బిసి పూర్తి అయితే 4 లక్షల ఎకరాలకు నీరందుతుందని వెల్లడించారు. నల్గొండలోని పెండింగ్ ప్రాజెక్టులతో పాటు, పాలమూరు రంగారెడ్డి వంటి ప్రజక్టులను పూర్తి చేస్తామనితెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 80 కోట్ల రూపాయలతో 20 ఎకరాల విస్తీర్ణంలో బహుళ ప్రయోజనాల వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ వసతి గృహాల్లో అన్ని కులాలకు సంబంధించిన విద్యార్థులను తీసుకోవడం జరుగుతుందని, రెండు నెలల్లో ఈ హాస్టల్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నామని మంత్రి ప్రకటించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుపై క్యాబినెట్లో చర్చించడమే కాకుండా, వంద కోట్ల రూపాయల బడ్జెట్ ను పెడుతున్నామని ఆయన తెలిపారు.

# గిరిజనులకు రేవంత్ ఇచ్చింది గాడిద గుడ్డు

- ట్రైబల్ డిక్లరేషన్ ఇచ్చి.. మోసం చేశారు
- బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ఇచ్చిన హామీలకు బడ్జెట్ కేటాయించకుండా మరోసారి గిరిజనులను మోసం చేసిన రేవంత్ సర్కార్ వారికి ఇచ్చింది గాడిద గుడ్డు అని బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్ నాయక్ విమర్శలు చేశారు. బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రకారం బడ్జెట్ కేటాయించకుండా గిరిజనులకు మోసం చేయడంపై గాంధీ భవన్ ముట్టడికి ప్రయత్నం చేశారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం కల్యాణ్ నాయక్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకావడంలేదని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యాజ్యోతి పథకం, మైదాన ప్రాంత గిరిజనుల కోసం నూతనంగా ఐటీడీఏ కేంద్రాల నిర్మాణం హామీ ఏమైందని కల్యాణ్ నాయక్ ప్రశ్నించారు. అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల ఆర్థికసాయం ఏమైందని, గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఏటా రూ.25 లక్షల హామీ ఏమైందని ఆయన నిలదీశారు. గాంధీభవన్ ముట్టడికి యత్నించిన గిరిజన మోర్చా నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. నాయకులను అరెస్టు చేసి బొల్లారం పీఎస్ కు తరలించారు. ఈ నిరసనలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనావత్ రవి నాయక్, రాష్ట్ర కార్యదర్శి అమ్మ శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేష్ రూపావత్, పద్మ్యా నాయక్, భాస్కర్ నాయక్, రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, గిరిజన మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# కవితకు మళ్లీ నిరాశే..

మొదటిపేజీ తరువాయి



పొడిగించారు. తీహార్ జైలు నుంచి కవితను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. కల్వకుంట్ల కవితతో పాటు ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే కోర్టు ముందు హాజరుపరిచారు. సీబీఐ కేసులో డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత వేసిన పిటిషన్ పై జులై 22న రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఈడీ, సీబీఐ వద్ద బలమైన సాక్ష్యాలు ఉండడంతో కవిత బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయని అంటున్నారు.

**ఆగస్టు 5న విచారణ**

ఈ కేసులో సీబీఐ దాఖలు చేసిన అడిషనల్ చార్జిషీట్ సరిగా లేదని బెయిల్ కోసం కల్వకుంట్ల కవిత దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణను ఆగస్టు 5కు రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది. సీబీఐ అదనపు చార్జిషీట్ ను పరిగణనలోకి తీసుకుంటున్నట్టు వెల్లడిస్తూ.. దీనిపై ఈ నెల 26న విచారణ చేపడతామని న్యాయమూర్తి కావేరీ భవేజా వెల్లడించారు. ఆ రోజు కవితను వర్చువల్‌గా హాజరుపర్చాలని ఆదేశించగా..కవితను నేడు వర్చువల్ గా హాజరుపర్చారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు ఈడీ మార్చి 15న ఇదే కేసులో అరెస్టు చేసింది. అయితే, ఈడీ కస్టడీలో ఉండగానే కవితను సీబీఐ కూడా అదుపులోకి తీసుకుంది. 3 రోజుల రిమాండ్ అనంతరం ఏప్రిల్ 15 నుంచి జుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత తీహార్ జైలులో ఉంటున్నారు. ఈ మధ్య కల్వకుంట్ల కవిత అనారోగ్యానికి గురైనట్లు, ఆమెను దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ హాస్పిటల్‌కు తరలించినట్లుగా కూడా వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆమె జ్వరం, లో బీపీతో బాధపడుతున్నట్టు జైలు అధికారులు తెలిపారు. అంతేకాక, కవిత దాదాపు 10 కిలోల బరువు తగ్గినట్లుగా కూడా బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

# పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణంపై విద్యుత్ శాఖ ఫోకస్

మొదటిపేజీ తరువాయి



కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారమే పనులు పూర్తవ్వాలని స్పష్టంచేశారు. అవసరమైన లేబర్లను సర్దుబాటు చేయాలని బీహెచ్ఈఎల్ అధికారులను కోరారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ స్టేజీ 1 పనులను ఈ ఏడాది అక్టోబర్ వరకు పూర్తిచేయాలని, స్టేజీ 2 పనులను వచ్చే ఏడాది మార్చి వరకు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ ప్లాంట్లను త్వరగా పూర్తిచేసేందుకు అవసరమైతే అత్యాధునిక టెక్నాలజీని వాడాలని ఆయన సూచించారు.




# సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**రాచకొండ సీపీ సుధీర్ బాబు**

**విశాల భారతి, హైదరాబాద్:** సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. శుక్రవారం నేరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో జరిగిన రాచకొండ కమిషనరేట్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ రెండవ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బంది సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఏడాది కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించి వారి అవసరాలు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఎజెండాలో పేర్కొన్న పలు అంశాలను పరిగణలోకి తీసుకుని వాటి అమలుకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఉన్నతాధికారులు, సభ్యులకు మధ్య వారధిగా ఉంటూ సిబ్బంది సంక్షేమం కోసం పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సొసైటీ సిబ్బందికి సూచించారు. సొసైటీ సభ్యులు తమ అకౌంట్ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడూ సులువుగా తెలుసుకునేలా వైకే ఇన్నోసాఫ్ట్ సంస్థ ద్వారా ఒక నూతన మొబైల్ యాప్ అందుబాటులోకి తెస్తామని కమిషనర్ పేర్కొన్నారు.

**సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఇవే..**

ఈ ఏడాది నుండి సభ్యుల మరణానంతరం అంత్యక్రియలకు అందించే డబ్బును రూ.50 వేల నుంచి రూ.60 వేలకు పెంచారు. పదవీ విరమణ సమయంలో అందించే డబ్బును రూ.30 వేల నుంచి రూ.40 వేలకు పెంచారు. సొసైటి సభ్యుల పిల్లలకు అందించే మెరిట్ స్కాలర్షిప్ లను విభాగాల వారీగా పెంచనున్నారు. ప్రస్తుతం సొసైటీ ద్వారా మంజూరు చేస్తున్న లోన్ మీద వడ్డీని 9% నుంచి 8.4% కి తగ్గించనున్నారు. అన్ డిస్ట్రిబ్యూటెడ్ ప్రాఫిట్ అమౌంట్ రూ.3.91 కోట్ల రూపాయలలో సభ్యు షేర్ అమౌంటుపై లాభాలను 202122, 202223, 2023 24 ఆర్థిక సంవత్సరాలకు సభ్యుల యొక్క థ్రిఫ్ట్ అమౌంటుకు కలపడం జరుగుతుంది. థ్రిఫ్ట్ అమౌంట్ పైన గత సంవత్సరం వడ్డీ 7.5% ఇవ్వగా, ఈ 202324 ఆర్థిక సంవత్సరానికి గాను 9% వడ్డీ ఇవ్వాలని నిర్ణయించారు. 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిటింగ్ పూర్తిచేసినట్లు ప్రకటించారు. గరిష్టంగా 30 నెలల గడువులో తీర్చేలా 3 లక్షల ఎక్స్ ప్రెస్ లోన్ మంజూరు చేయడం జరుగుతుంది. బ్యాంక్ అకౌంట్స్ లో ఉన్న ఈబీఎఫ్ (ఎంప్లాయి బెనెవోలెంట్ ఫండ్), డీఆర్ఎఫ్ (డెత్ రిలీఫ్ ఫండ్) ఫండ్స్ నుండి 80% వరకు సొసైటీ సభ్యలకు లోన్ మంజూరు చేయడం కోసం ఉపయోగించనున్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డీసీపీ అడ్మన్ ఇందిర, సొసైటీ సెక్రెటరీ ఏసీబీ ఎస్పీ శ్రీధర్ రెడ్డి, సొసైటీ ట్రెజరర్ కె.బాలరాజ్, డైరెక్టర్లు జంగయ్య, రవిందర్ రెడ్డి, వలరాజు, మహిపాల్, సువర్ణ, లక్ష్మి ప్రసన్న, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్ బాబు, ఇతర సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పెంచాలి

■ పంతంగి వీరస్వామి గౌడ్




**సూర్యాపేట, విశాలభారతి** తెలంగాణలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పెంచాలి అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి కేవలం రూ.68 కోట్లు, నీరాకు రూ.25 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం ఆవిష్కరణ సభలో కల్లుగీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మొకులు ఇస్తామని చెప్పారని తెలిపారు. రెండు లక్షల 50 వేల మంది సభ్యత్వం కలిగి ఉన్న వారిలో లక్ష మందికి ఇచ్చిన రూ.90 కోట్లు అవసరం పడతాయని, నక్లెస్ రోడ్ లో ఉన్న నీరా కేఫ్ కు అనుబంధంగా జిల్లాలలో ఏర్పాటుచేసిన మిషనరీకి, దీనిని అన్ని జిల్లాలకు విస్తరించడానికి కనీసం రూ.100 కోట్ల బడ్జెట్ రుణాలు, తదితర సంక్షేమం కోసం తగిన బడ్జెట్ అవసరమని,ప్రభుత్వం పునాలోచించి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు 5,000 వేల కోట్లు కేటాయించాలని అన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం విద్యపై కేటాయించిన బడ్జెట్ నిరాశపరిచింది

■ డి టి ఎఫ్ పి.శంతన్



**ఆర్మూర్, విశాల భారతి** బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో విద్యరంగంపై బడ్జెట్ కేటాయింపులు తగ్గించి విద్యా రంగం నిర్వీర్యం కావడానికి కారణమైందని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నిజాంబాద్ జిల్లా ఇంచార్జ్ శంతన్ తెలిపారు. అదేవిదంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 15% నిధులు విద్యారంగానికి కేటాయించి విద్యారంగ పటిష్టతకు, ఉచిత నాణ్యమైన విద్య బలోపేతం కోసం కృషి చేస్తామని, మేనిఫెస్టోలో చేసిన వాగ్దానం నిలబెట్టుకోకపోవడం విద్యారంగ నిపుణులను, మేధావులను నిన్నటి బడ్జెట్ కేటాయింపులు తీవ్ర నిరాశకు గురిచేశాయి అన్నారు. విద్యా రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని మొత్తం పౌర సమాజం గత కొన్నేళ్లుగా ఆందోళనకు గురి అవుతున్నదనే విషయం పరిగణలోకి తీసుకొని విద్యారంగానికి గణనీయంగా బడ్జెట్ కేటాయింపులు ఉంటాయనుకుంటే తక్కువ బడ్జెట్ కేటాయింపులు తీవ్ర నిరాశకు గురిచేశాయి అని తెలిపారు. 2022లో నాటికి 68 మంది ఐదవ తరగతి విద్యార్థులు, రెండవ తరగతి పుస్తకాన్ని కూడా చదవలేక పోతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే పౌర సమాజం కృషితో గద్దెకెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ఇచ్చిన కేటాయింపులు చూస్తే తీవ్ర నిరాశే మిగులుతుంది అని తెలిపారు. 2 లక్షల 91 వేల 159 కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్లో విద్యకు కేవలం 21 వేల 2 వందల 92 కోట్లు నిధులు కేటాయించడం బాధాకరం. అంటే ఈ మొత్తం బడ్జెట్లో విద్యకు 7.3% నిధులు మాత్రమే కేటాయించడం చూస్తే గత చంద్రశేఖర రావు ప్రభుత్వానికి ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెద్దగా తేడా కనిపించడం లేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో విద్యకు 15% నిధులు కేటాయిస్తానని ప్రజలకు మాట ఇచ్చి తన మేనిఫెస్టోను తానే విస్మరించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. భారత దేశంలోని ఇతర రాష్ట్రాలు తమ తమ బడ్జెట్లలో విద్యకు కేటాయింపులు తెలంగాణ కన్నా రెండు మూడు రెట్లు ఎక్కువగా కేటాయించాయి అన్నారు. తమిళనాడు 13.4%, కర్ణాటక 12.9% ,కేరళ 14.8% , ఆంధ్ర ప్రదేశ్ 12.7% నిధులు విద్యకు కేటాయించాయి. అంతేకాకుండా మహారాష్ట్ర 16.3%, మధ్యప్రదేశ్ 16.1%, బీహార్ 18.4%, ఢిల్లీ 23.5% నిధులు విద్యా రంగానికి కేటాయించాయి అని తెలిపారు. గత ఓట్ అకౌంట్ బడ్జెట్లో విద్యారంగానికి 21వేల 389 కోట్ల రూపాయలు కేటాయించగా ఈ పూర్తిస్థాయి బడ్జెట్లో 21 వేల 292 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తే ఈ ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని ప్రాధాన్యత లేని రంగంగా పరిగణిస్తుందనేది తేటతెల్లమవుతుంది. కావున ప్రస్తుతం కేటాయించబడిన బడ్జెట్ పై సమస్యలు పరిష్కారానికి ఆటంకంగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్య రంగానికి బడ్జెట్ కేటాయింపులపై పునః సమీక్షించి బడ్జెట్ పెంపుదల నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన డిమాండ్ చేశారు.



బెల్లంపల్లి 2 టౌన్

# ఎస్ఐగా మహేందర్ బాధ్యతల స్వీకరణ

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి 2 టౌన్ లో పనిచేసిన ఎస్ ఐ రమేష్ బదిలీలో భాగంగా రామగుండంకు బదిలీ అయ్యారు. అదే స్థానంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐగా మహేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు పూల బొకేతో ఘనంగా స్వాగతం పలికారు. ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు.




# పేరూరు గ్రామంలో పరిశుధ్య పనులు

**వాజేడు, విశాలభారతి:** వాజేడు మండల కేంద్ర పరిధిలోని పేరూరు గ్రామపంచాయతీ యందు పలు గ్రామాల్లో పరిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లోని వీధుల వెంట నీలో నిల్వ ఉన్న ప్రదేశం లో మరియు మంచినీరు పంపుల వద్ద బ్లీచింగ్ పౌడర్ స్ప్రెడింగ్ చేయడం జరిగింది. వర్షాలు అధికంగా కురవడం వల్ల గ్రామస్తులు తమ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

**ఆర్మూర్, విశాల భారతి** సీజన్ లో వచ్చే డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల మండల కేంద్రంలో ఉన్న ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం డా. ప్రవీణ్ కుమార్ అవగాహన సదస్సును నిర్వహించారు. పాఠశాలలో కలియ తిరుగుతూ వంట సరుకులు ఉన్న గదిని పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు తప్పనిసరిగా శుభ్రత పాటించాలని తెలిపారు. నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకొని పలు కాలనీలో తిరుగుతూ డ్రైనేజీలను శుభ్రపరిచారు. చెత్త ఉన్న ప్రదేశాలను గుర్తించి బ్లీచింగ్ పౌడర్ చల్లి క్లోరినేషన్ చేశారు. నీటి గుంతలలో ఆయిల్ బాల్స్, తెమిపాస్ మందును పిచికారి చేశారు. ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం:వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహనను కల్పించి, ఫ్రైడే డ్రైడే ప్రాముఖ్యతను వివరించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీరునిలవకుండా జాగ్రత్త పడాలి. వర్షాకాలం కావడంతో కొత్తనీరు వచ్చే అవకాశం ఉంది కావున నీరు కలుషితం అయ్యే అవకాశాలు ఎక్కువ ఉంటాయి కాబట్టి ప్రధానంగా వ్యాపించి డయేరియా, కలరా, టైపాడ్ వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, గ్రామ కార్యదర్శి ఇస్సపల్లి నవీన్ కుమార్, పి హెచ్ ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్ భాస్కర్, ఏఎన్ఎం శైలజ, ఆరోగ్య కార్యకర్తలు రేణుక ఆశా, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉధృతంగా పారుతున్న పేరూరు గోదావరి

**వాజేటి, విశాలభారతి:** గత కొద్ది రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పేరూరు గోదావరి 17.5 మీటర్ల పెరిగి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి ముప్పు గ్రామాలైన టేకులగూడెం, చందుపట్ల ,కృష్ణాపురం గ్రామాలను గోదావరి చుట్టుముట్టడంతో ఆయా గ్రామాలకు రహదారి సౌకర్యం నిలిచిపోవడంతో ప్రజలు భయ ఆందోళనకు గురి అవుతున్నారు. పోలీస్ శాఖ వారు గోదావరి వేగంగా పెరుగుతుండడంతో ముందస్తు జాగ్రత్తగా ప్రజలు ఎవరు బయటకి రాకూడదని హెచ్చరికలు జారీ చేశారు.



# బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

■ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమాల సతీష్

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది కాంగ్రెస్ ఎంపీలను, 8 మంది బిజెపి ఎంపీలను పార్లమెంటుకు పంపిస్తే వీళ్ళు తీసుకువచ్చింది తెలంగాణ రాష్ట్రానికి గుండు 0 బడ్జెట్ తీసుకువచ్చారు. అదే బిఆర్ఎస్ పార్టీ ఎంపీలను పార్లమెంటుకు గెలిపించి పంపినట్లు ఉంటే తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్ర ప్రభుత్వంపై ఆ పార్లమెంట్ ఆవరణలో నల్ల బ్యాడ్జీలతో ధర్నాలైనా చేసి కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి ఐనా నిధులను తీసుకొచ్చే వారని అన్నారు. ఇప్పుడు కేంద్రంతో కొట్లాడే దమ్ము ధైర్యం ఎవరికి లేక ఈ తెలంగాణ ఎంపీలు దద్దమ్మల్లాగా చూస్తూ ఉంటున్నారని అన్నారు. పార్లమెంట్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు లేకపోబట్టి తెలంగాణ రాష్ట్రానికి ఎంత అన్యాయం జరుగుతుందో ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు గుర్తించాలని వేడుకొన్నారు. కార్యక్రమంలో హనుమంతు,నాగేశ్వరరావు, గణేష్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

■ బిసి ఉద్యమకారుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**పాలకీడు, విశాలభారతి:** ఈనెల జూలై 28న హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లోని రాజ్ బహదూర్ గౌర్ హాల్ నందు జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర స్థాయి విస్తృత జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.. స్వాతంత్ర వచ్చిన ఈ 78 సంవత్సరాల కాలంలో బీసీలు గురైనంతగా ఎవరు కూడా వివక్షతకు గురికాలేదని అన్నారు. జెండాలు మారినా పాలకులకు బీసీల పట్ల వాళ్ళ నిర్లక్ష్య వైఖరి కొనసాగుతూనే ఉన్నదని, నేడు బీసీ వ్యక్తి ప్రధానమంత్రిగా ఉన్నప్పటికీ ఈ దేశంలోని బీసీలకు జరిగినది అన్యాయమే తప్ప న్యాయం జరగటం లేదని, జనాభాలో 56 శాతంగా ఉన్న బీసీలకు న్యాయం జరగలేనప్పుడు దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారు. సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఇన్చార్జి ఎన్ బాల మల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.



# సిసి రోడ్డు వేయాలని నాట్లు వేసి నిరసన

**తొర్రూరు, విశాలభారతి:** తొర్రూరు మున్సిపాలిటీ లోని 9వ వార్డు గోశాల ముందు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు శుక్రవారం బురదమయంగా ఉన్న రోడ్డుపై వరి నాటు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని అనేకసార్లు మున్సిపల్ కమిషనర్,స్థానిక కౌన్సిలర్ కు చెప్పినప్పటికీ పట్టించుకోకుండా సిసి రోడ్లు వేయకపోవడంతో చినుకు పడితే చిత్తడిగా మారుతుందని, దీంతో ఇతర పనులకు ఇంట్లో నుంచి బయటికి వెళ్లాలంటే జారీ పడిపోతున్నామని, టూవీలర్లు కనీసం నడవకుండా ఉండడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నామని, మా ప్రాంతంలో కాంట్రాక్టర్లు సిసి రోడ్లు నిర్మాణానికి ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఆ వాహనాల రాకపోకల వలన రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి బురదమాయంగా మారిపోయిందని వాపోయారు. ఇండ్లు ఉన్న దగ్గర సిసి రోడ్డు వేయకుండా ఖాళీ ప్లాట్లు ఉన్న ప్రాంతంలో సిసి రోడ్లు వేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సిసి రోడ్లు వేయాలని కోరారు. ఈ నిరసనలో స్థానికులు డాక్టర్ సోమశేఖర్, గూడెల్లి ప్రేమలత, మోటం శివ, మోటం లక్ష్మి, దండే అరుణ, ప్రవీణ రాణి, జీలకర పూలమ్మ, లింగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ దివస్

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ దివస్ ను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కల్నల్ సంతోష్ బాబు విగ్రహం వద్ద కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సూర్యాపేటకు చెందిన గోపయ్య చారితో పాటు పలువురు సైనికులకు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు చల్ల లక్ష్మయ్య మాట్లాడుతూ మనం ఈ భారత భూమి గడ్డ మీద స్వేచ్ఛగా నివసిస్తున్నామంటే దేశ సరిహద్దుల్లో సైనికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక మన ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా కార్గిల్ దివస్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, ఆర్ సి మీలా వాసుదేవ్, జెడ్సి బెలిదే శ్రీనివాస్, పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్య, పబ్బతి ప్రవీణ్, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధాన్ని గాలికి వదిలేసిన మున్సిపల్ అధికారులు

**తొర్రూరు, విశాలభారతి:** పారిశుద్ధాన్ని గాలికి వదిలేసిన మున్సిపాలిటీ అధికారులు. తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15,వ వార్డులో చెత్తాచెదారాలతో ఈగలు దోమలకు నిలయాలుగా మారింది మున్సిపాలిటీ కార్యాలయానికి అడుగు దూరం లో ఉండటం విశేషం. గత కొద్ది రోజుల నుండి ఈగలు, దోమలతో అక్కడి ప్రజలు విష జ్వరాలతో తీవ్రమైన అనారోగ్యాలతో బాధపడుతున్నారు. మున్సిపల్ , సానిటరీ అధికారులు పట్టించుకోవడం లేదు అంటూ కాలనీవాసులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ఆఫీసు దగ్గరగా ఉన్న ఇక్కడ పారిశుద్ధాన్ని పర్యవేక్షించడానికి అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు అని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వెనక సంధు నుండి బొడ్రాయి వరకు చెత్త పేరుకుపోయి వాటిపై ఈగలు దోమలతో, ఈ వర్షాకాలంలో దోమలు,ఈగలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు అంటు, పారిశుధ్యం చేయటంలో పూర్తిగా అధికారులు విఫలమయ్యారని. మున్సిపాలిటీలో గత ప్రభుత్వం పట్టణ ప్రగతి, ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు, నిర్వహించిన వారానికి ఒక రోజు ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి. కార్యక్రమంలో బొల్లు రాజు, బొల్లు హరీష్, పల్లె కర్రయ్య, పల్లె సమ్మక్క, పల్లె సైదులు తదితరులు పాల్గొన్నారు.



# గుట్కా పాకెట్లు పట్టివేత

**నడిగూడెం, విశాలభారతి:** మండలంలోని వల్లాపురం గ్రామంలో గల ఉపేందర్ కిరాణా షాపులో సుమారుగా 3350 రూపాయలు విలువగల గుట్కా ప్యాకెట్లను పక్కా సమాచారం మేరకు పట్టుకొని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ జి అజయ్ కుమార్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా గుట్కా అమ్మకాలు జరిపిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# అమరవీరుల సేవలు మరువలేనివి

**తొర్రూరు, విశాలభారతి:** కార్గిల్ లో భరతమాత సేవలో అసువులు బాసిన అమర జవాన్లకు జోహార్లు అర్పిస్తూ తొర్రూరు పట్టణంలో బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు కాగడాల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999 దాయాది పాకిస్థాన్ దొంగ చాటుగా భారత సరిహద్దు దాటి లోపలికి వచ్చి భారత భూభాగాన్ని ఆక్రమించాలనే కుట్రకు పాల్పడడంతో భారత సైన్యం ఆ కుట్రలను తిప్పి కొట్టి వీరోచితంగా పోరాడి పాకిస్థాన్ ను చిత్తు చిత్తుగా ఓడించి తరిమి తరిమి కొట్టి నేటికీ 25సం""లు పూర్తయింది అని ఈసందర్భంగా వీర జవాన్లకు నివాళులు అర్పించాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర వ్యాప్తంగా కాగడాల ర్యాలీ చేపట్టింది అని తెలిపారు.మనం ఈరోజు కంటినిండా నిద్ర ,ఎలాంటి భయం లేకుండా జీవిస్తున్నా మంటే దేశ సరిహద్దు లో సైనికుల త్యాగం, వీరోచిత పోరాటమే నని తెలిపారు.ప్రతీ ఒక్కరూ అమర వీర సైనికులకు శ్రద్ధాంజలి ఘటించాలని పిలుపునిచ్చారు.యువత కార్గిల్ అమర వీరుల స్పూర్తితో సైన్యం లో చేరి భరతమాత సేవలో పునరంకితం కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి,బీజేవైఎం,ఏబీవీపి నాయకులు పల్లె కుమార్,రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, బొచ్చు సురేష్,గడల శేఖర్, మంగళపల్లి యాకయ్య, ఆర్.రాజ్ కుమార్,గట్టు రాంబాబు,గట్ల భరత్,జలగం రవి,గంగధారి సిద్దు,విష్ణు వర్ధన్ చారి,నడిగడ్డ సందీప్,నూకల నవీన్,ఛలపతి రాజ్, విజయ్ కుమార్,సంతోష్,శివసాయి, శ్రీనాథ్, శివ, భాస్కరాచారి, ముకేష్, పెండ్యాల గణేష్,సుమన్,శ్రీనివాస్ చారి, జగదీష్, రాంమూర్తి,తేజస్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైకి స్వాగతం

■ తీగల దయాకర్ గౌడ్..



**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సృజన్ కుమార్ ను దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు గేమా నాయక్, దేవా నాయక్, దశరథ, యాదగిరి, అబ్బసాయిలు, తదితరులున్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పేరూరు వైద్య అధికారి రాహిల్**

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలో పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి గ్రామాల్లో డాక్టర్ రహిల్ ఆధ్వరంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. టైఫాయిడ్, మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వర్షకాల సీజన్ లో వచ్చే జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. ప్రతి ఒక్కరు వేడి చేసి చల్లార్చిన నీరు త్రాగాలని ఇంటి చుట్టు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో రాపాక రోషాలు తండ్రి రాపాక బిక్షపతి గుండెపోటుతో మరణించడం తెలిసి జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు పల్లా సుందరాం రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. వారి వెంట మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేష్ గౌడ్, నియోజవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ గౌడ్ తదితరులు పరామర్శించినారు.



# చిన్న బుచ్చిరెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ కొండ చిన్న బుచ్చిరెడ్డి తల్లి కొండ లక్ష్మీ మరణించారు. విషయం తెలిసి జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు పల్లా సుందరాం రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు యూత్ నాయక్ తదితరులు పమర్శించినారు.



# మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన సదస్సు

**మునుగోడు, విశాల భారతి** డివైఎఫ్ఐ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలో సత్య ఫంక్షన్ హాల్ లో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి అధ్యక్షతన గంజాయి డ్రగ్స్ నిర్మూలన, విద్యార్థులు, యువత పాత్ర అంశం పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా చండూరు సీఐ వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. చిన్న వయసులో మాదక ద్రవ్యాలు సేవించి జీవితాలు ఆగం చేసుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎస్సై చందా వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్, పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మిర్యాల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థ ఎన్నికలపై దృష్టి పెట్టాలి

- బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము

**వనపర్తి, విశాల భారతి::** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థ ఎన్నికలపై పట్టణ కార్యవర్గ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము మాట్లాడుతూ... అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ లెవెల్ కమిటీలు ఎలా పని చేశాయో అంతకు రెట్టింపుగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చి ఎనిమిది నెలలు కావస్తున్న ప్రజల సమస్యలను గుర్తించడం లేదని, గారడి మాటలతో పబ్బం గడుపుతున్నారన్నారు. ప్రజా సమస్యల కోసం ప్రజల వెంటంటూ ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు పీఎం విశ్వ కర్మ ఆవాస్ యోజన అంత్యోదయ రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలలో కార్యకర్త చురుకుగా పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. బిజెపి దిశా నిర్దేశం తో ముందుకెళ్లి వనపర్తి మున్సిపాలిటీ పాలకమండలి చైర్మన్ గా బిజెపి అభ్యర్థి కైవసం చేసుకోవాలని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోక్ నాథ్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీశైలం, సుమిత్రమ్మ, కొమ్ము సామెల్, అశ్విని రాధా, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి
- పిడిఎసు యూ - పి వై ఎల్



**సూర్యాపేట, విశాలభారతి** రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో పిడిఎస్యూ, పి వై ఎల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మినారాయణ, పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 202425 వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పై నిరుద్యోగులు, విద్యార్థులు గంపెడంతా ఆశలు పెట్టుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ ను చూస్తే ఉసురుమనేలా ఉందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ ను పరిశీలిస్తే నిరుద్యోగం, విద్యా అంశాలను గాలికి వదిలేసినట్లు కనిపిస్తుందని, మొత్తం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2,91,159 కోట్లు కాగా దానిలో కేవలం 21,292 కోట్లు విద్యారంగానికి కేటాయించారని, ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ఏ మూలకు సరిపోవని, ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో, యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక వెంటిలేషన్ పై ఉన్నాయని వాపోయారు. విద్యార్థులకు ఇవ్వవలసిన సుమారు రూ.8,000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్స్ ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళికలు లేవని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు రెడ్ కార్పెట్ పరచడం, ఫీజుల దోపిడీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చే విధంగా వీరి బడ్జెట్ ఉందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వాహకంతో ఈ భారం విద్యార్థులపై మరింత పెరగనుందని, బడ్జెట్ లో నూతన విద్యాసంస్థల ప్రస్తావనలేదని, ఎన్నికల్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి బడ్జెట్ ను కేటాయించలేదని, కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో విద్యార్థులకు నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, ఆ హామీలను అమలు చేయాలంటే ఈ బడ్జెట్ ఏ మాత్రం సరిపోదని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడు నెలలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి స్పష్టమైన ప్రకటనని ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులను కేటాయించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి స్పష్టమైన విధివిధానాలను తయారు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ నెల 31న వేలాదిమంది విద్యార్థి యువకులతో కలిసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎసుయూ, పి వై ఎల్ నాయకులు, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్రెపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధ దంపతుల సొంత ఖర్చులతో ఆశ్రయం ఏర్పాటు

**మంచిర్యాల, విశాల భారతి** నెన్నెల మండలం గంగారం గ్రామంలోని దుబ్బగూడంకు చెందిన సల్లూరి వీరమల్లు లస్మక్క దంపతుల ఇల్లు కొద్దీ రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కూలిపోవడంతో వృద్ధ దంపతులు నిరాశ్రయులయ్యారు. దీంతో స్పందించిన గ్రామ యూత్ నాయకులు జాడి రాజకుమార్ సొంత ఖర్చులతో బాధిత కుటుంబానికి భరోసాగా నిలిచారు. సుమారు రూ. 30 వేల విలువగల ఇంటి సామగ్రి రేకులు పోల్స్ సంబంధిత సామాగ్రిని అందజేశారు. బాధితులకు అండగా నిలిచేందుకు మనవత్వవాదులు ముందుకు రావాలన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సాధ్యమైనంత వరకు తోచిన సాయం అపధలో ఉన్నవారికి అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రాజ్ కుమార్ ని పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జలీల్, నాయకులు భీస్మయ్య, అశోక్, స్వామి, రాము, ప్రశాంత్, అశోక్, సురేష్, రాజేందర్, పోశం,అంకులు, తదితరులు పాల్గొన్నారు..



# గీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు

- బాధితుడిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి వినతి..

**చిగురుమామిడి, విశాల భారతి** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ గౌడ సంఘ సభ్యుడు పైడిపల్లి అనిల్ గౌడ్ ఇటీవల గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు పైకి ఎక్కి ప్రమాదవశత్తు కింద పడి గాయాలు అయిన విషయం తెలుసుకున్న చిగురుమామిడి మండల గౌడ సంఘం నాయకులు శుక్రవారం బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. చాతి పైన,కుడి చెయ్యికి తీవ్ర గాయాలు అయినట్లు బాధిత కుటుంబ సభ్యులు గౌడ సంఘం నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇలాంటి ప్రమాద సంఘటనలు రోజుకు ఎన్నో ఒకచోట జరుగుతూనే ఉన్నాయని, ఎక్సైజ్ మంత్రి సేఫ్టీ మోకులు అందించి గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. గాయపడ్డ పైడిపల్లి అనిల్ గౌడ్ కు ప్రభుత్వం ఆర్థిక సంఘం అందజేయాలని గౌడ సంఘ నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం గౌడ్, గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర పరశురాములు గౌడ్,చిన్నముల్కనూర్ గౌడ సంఘం ప్రెసిడెంట్ పైడిపల్లి చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి దందా దళారులను ప్రోత్సహించకండి

- బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్

**వనపర్తి, విశాల భారతి ::** అనుమతులకు మించి అక్రమ మైనింగ్ రవాణాను అరికట్టాల్సిన బాధ్యత మైనింగ్ అధికారిపై ఉందని బిజెపి దళిత జిల్లా మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం బిజెపి జిల్లా నాయకులతో కలిసి మైనింగ్ ఏడి గోవిందరాజులు కు మైనింగ్ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి మండలంలో, జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణాలను మైనింగ్ అధికారులు ప్రోత్సహిస్తున్నారని డిమాండ్ చేశారు. పర్యావరణానికి విఘాతం కలిగించే అంశాలను పరిగణలకు తీసుకొని మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మైనింగ్ అధికారులు ఇచ్చిన అనుమతులు గోరంత అయితే... మట్టి దందా దళారులు అనుమతులకు మించి తవ్వుతున్న పరిస్థితులను మైనింగ్ అధికారులు దృష్టి పెట్టకుండా వారికి వత్తాసు పలకడం సరికాదన్నారు. రెండు మూడు రోజుల్లో మైనింగ్ అధికారులు అక్రమ మట్టి దందా చేసే దళారులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పర్యావరణ హితం కోసం పాటుపడతామన్నారు. ఒక ట్రిప్పు బిల్లుతో పది నుంచి 15 ట్రిప్పులు రైతుల పంట పొలాల నుంచి స్వీకరిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వివరించడం సరైంది కాదన్నారు. మైనింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే అక్రమ మట్టి దందాకు తెరలేపుతున్నారు అన్నారు. వారి వెంట బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

# గంజాయి రహిత జిల్లాగా మార్చాలి

- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**కొత్తగూడెం, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖతో పాటు జిల్లా ప్రజలు కూడా సమాచారం అందిస్తూ భాధ్యతగా వ్యవహారించాలని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శుక్రవారం రోజు ప్రకటనను విడుదల చేశారు. జిల్లాలో ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేసి నిషేధిత గంజాయిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు సహకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అలవాటుగా యువకులు గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, అట్టి ప్రదేశాలలో నిషేధిత గంజాయిని సేవిస్తూ ఎవరైనా కనపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. నిషేధిత గంజాయి రవాణా, విక్రయం, వినియోగాలకు సంబంధించి సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేసారు. జిల్లాలో గంజాయిని నివారించడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.



# మౌలిక వసతులు కల్పించాలి

- ఇసంపల్లి శృతిలయ

**భద్రాచలం, విశాలభారతి:** దుమ్ముగూడెం మండలం సీతారాంపురం దళిత పేట చర్చి చుట్టుపక్కలో ఉన్న కుటుంబాల వారికి మౌలిక వసతులు కల్పించాలని మహాజన సమితి దుమ్ముగూడెం మండల మహిళా కార్యదర్శి ఇసంపల్లి శృతిలయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళితపేటలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి దళితులు ఇక్కడ నివాసం ఉంటున్నారని వారికి కనీస సౌకర్యాలు అయిన వీధిలైట్లు సిమెంట్ రోడ్లు మంచినీళ్ల సౌకర్యం కల్పించలేదని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. దళితపేట అయినందున ఇక్కడకు ఏ అధికారి రావట్లేదని దళితులను ఇంకా వివక్షతకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి తక్షణమే దళిత వాడకు వచ్చి మంచినీళ్లు వీధిలైట్లు సిమెంట్ రోడ్లు సౌకర్యం కల్పించాలని ఆమె కోరారు ఈ సమావేశం లో గడ్డం సుజాత, ఆదిలక్ష్మి చంద్రుగొండ రమాదేవి, సంపతి కవిత, మురికిపూడి యమున, ఇసంపల్లి నాగమణి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రె పిల్లను రక్షించబోయి గొర్రెలకాపరి మృతి

- మృతదేహాన్ని బయటకు తీసేందుకు ప్రయత్నాలు



**చిగురుమామిడి, విశాల భారతి** బావిలో పడ్డ గొర్రె పిల్లను రక్షించేందుకు ప్రయత్నించిన గొర్రెల కాపరి అదే బావిలో పడి మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రేకొండ గ్రామానికి చెందిన మొగిలి బొందయ్యయాదవ్(75), సంగెం కనకయ్య అనే ఇద్దరు గొర్రెల కాపరులు తమ గొర్రెలను కాస్తూ జీవనం సాగిస్తున్నారు. అదే వృత్తిలో భాగంగా శుక్రవారం మూడున్నర గంటల సమయంలో బొడ్డు శంకర్ వ్యవసాయ పొలం వద్ద గొర్రెలను కాస్తుండగా ఓ గొర్రె పిల్ల బావిలో పడింది. బావిలోకి దిగి గొర్రెను రక్షించబోయిన బొందయ్య యాదవ్ అందులో పడిపోయినట్లు తోటి గొర్రెల కాపరి వివరించారు. 16గజాల బావి నిండా నీళ్లు ఉండడంతో మృతదేహాన్ని బయటకి తీసేందుకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న చిగురుమామిడి పోలీసులు బావి వద్దకు వెళ్లి గజ ఈతగాళ్లను రప్పించి మృతదేహాన్ని బయటకి తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా నివారించాలి

- ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచాలి
- నీటిని నిలువ చేయకండి



**అనంతగిరి, విశాలభారతి:** సీజనల్ వ్యాధులు, దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్య పర్యవేక్షకులు డాక్టర్ లక్ష్మి ప్రసన్న ప్రజలకు సూచించారు. గ్రామాలలో డెంగ్యూ, మలేరియా నివారణ అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న విలేకరులతో మాట్లాడుతూ.. దోమల నియంత్రణకు దోమతెరలు వాడాలని అన్నారు. గ్రామాల్లో చుట్టుపక్కల పరిసరాలు పరిరక్షించుకోవాలని,చెత్తాచెదారం వంటి పదార్థాలు ఉంచకూడదని తెలిపారు. జ్వరాలు రాకుండా, సీజనల్ వ్యాధుల భారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాచి చల్లార్చిన క్లోరినేషన్ చేసిన నీటిని త్రాగాలని అన్నారు. ఆహారంపై ఈగలు వాలకుండా మూతలు పెట్టి ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



# సీఎం సహాయ నిధి పేదలకు వరం

- బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి విశాల భారతి** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.24 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు చెక్కు రూపేణా నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని పేర్కొన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు.ఈ మేరకు వైద్య చికిత్సకు సహకారం అందించిన ఎమ్మెల్యే గాంధీకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులను సుందరంగా తీర్చిదిద్దాలి

- శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో అంతర్గత రహదారులు సైతం పరిశుభ్రతకు నెలవుగా నిలవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితుల నుంచి ముక్కున వేలేసుకునేంత శుభ్రంగా అందంగా రహదారులను తీర్చిదిద్దాలని ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జడ్సీ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈసందర్భంగా గచ్చిబౌలిలోని ప్రధాన రహదారిపై మూడు కిలో మీటర్ల మేర నడకతో పరిశుభ్రత చర్యలను పరిశీలించారు.అనంతరం శిల్ప లేఔట్ ఫ్లై ఓవర్‌పై పారిశుధ్య పనులతో పాటు గచ్చిబౌలి, బయో డైవర్సిటీ కూడళ్లను జడ్సీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉందన్న స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని,ఫ్లై ఓవర్‌లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జడ్సీ ఆదేశించారు.డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీ రజనీకాంత్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నగేష్ ఉన్నారు. ఎస్ఈ శంకర్,ఈఈలు,డీఈలు,బయో డైవర్సిటీ విభాగం అధికారులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు భూమిని కాపాడండి

**తుర్కయంజాల్, విశాలభారతి:**తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ గ్రామంలోని వక్ఫ్ బోర్డు భూమిని కాపాడాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి స్థానికులు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రంగారెడ్డిని స్థానిక నాయకులు శుక్రవారం రోజున కలిశారు. ఇంజాపూర్ లోని సర్వే నెంబర్ 247లో గల 1.27 ఎకరాల వక్ఫ్ బోర్డు భూమిని ఇతరులకు కేటాయించవద్దని విన్నవించారు. ముస్లిం మైనారిటీ ప్రార్థనలకు మాత్రమే ఈ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ గ్రామ మైనారిటీ సంఘ సభ్యులు మొహమ్మద్ రహీం, మొహమ్మద్ బురాన్, మొహమ్మద్ మజర్, మొహమ్మద్ శరీఫ్, మొహమ్మద్ రఫీక్, మొహమ్మద్ ఇల్యాస్, మొహమ్మద్ రషీద్, మొహమ్మద్ ముజీబ్ ఖాన్, మొహమ్మద్ మజీద్, మొహమ్మద్ అఫ్రోజ్, తుర్కయంజాల్ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా, మొహమ్మద్ షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ ఏసిపి శ్రీకాంత్ ని కలిసిన సాయిబాబ




**శేరిలింగంపల్లి,విశాలభారతి:**మాదాపూర్ ఏసీపీ సిహెచ్ శ్రీకాంత్ ని ఆయన కార్యాలయంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు ఏసిపి శ్రీకాంత్ ను శాలువాతో సత్కరించి,బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో సాయిబాబాతో పాటు డివిజన్ వార్డు మెంబర్ దారుగుపల్లి నరేష్ ఉన్నారు.

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



**తుర్కయంజాల్, విశాలభారతి:**విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శివకుమార్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే ఈ విషయం అర్థమవుతోందని, ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వమేనని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతోందన్నారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు. కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ ను కూడా విద్యారంగానికి కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కంటే తక్కువ కేటాయించడం దారుణమన్నారు. యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 1000 కోట్లు, పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ గురించి ప్రస్తావన లేదని శివకుమార్ విమర్శించారు.ఇంటిగ్రేటెడ్ గురుకులాలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, సొంత భవనాలు నిధులు లేవని, ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు, విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని విమర్శించారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు. లేదంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.





# పేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- తొర్రూరులో క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ.

**పాలకుర్తి/తొర్రూరు, విశాల భారతి:** పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 51 మందికి రూ.11 లక్షల 81 వేల ఐదు వందల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ క్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులను నయం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి లక్ష రూపాయలు మంజూరు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో ప్రజాకర్షక పథకాలు అమలు చేస్తూ బంగారు తెలంగాణ ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ఉందని అన్నారు. ఆరు గ్యారెంటీల్లోని పథకాలను అమలు చేస్తున్నామని, త్వరలోనే మిగిలిన పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్యా నాయక్, రాపాక సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, పలు మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, సురేష్ నాయక్, గిరగాని కుమారస్వామి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, పట్టణ వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్లిష్ట పరిస్థితుల్లోను ప్రజానుకూల బడ్జెట్

- సోమగోని నవీన్ గౌడ్



**మునుగోడు, విశాల భారతి** రాష్ట్రంలో రూ.6.71లక్షల కోట్ల అప్పున్న సంక్లిష్ట పరిస్థితుల్లో రూ.2.91 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం సంతోషకరమని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 202425 వార్షిక బడ్జెట్ రాష్ట్రాభివృద్ధి పేదల సంక్షేమన్ని సమన్మయం చేసుకొని రూపొందించిన బడ్జెట్ గా ఉందని ఎన్ ఎస్ యు ఐ మునుగోడు మండల నాయకుడు సోమగోని నవీన్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి రూ. 72 వేల కోట్లు కేటయించి రేవంత్ రెడ్డి సర్కార్ చరిత్రలో నిలిచిందన్నారు. విద్య వైద్య రంగాలకి గత ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులు కేటాయించడం ద్వారా ఆ రంగాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి చటుకుందని అన్నారు. బడ్జెట్ రూపకల్పనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో పాటు ఇతర మంత్రులకు, శాసనసభ్యులకు అధికారులకి కృతజ్ఞతలు తెలిపారు.



# భూ భాదితుడికి న్యాయం చేయండి

- జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ లో ఫిర్యాదు
- నేషనల్ ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ ప్రివెన్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు బచ్చల రాంప్రసాద్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని సీతారాంపేట్ లో తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు సర్వే నెంబర్ 289/14 లో 11 ఎకరాల 20 గుంటల భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన సాతిరి చిన్న వెంకయ్య కు 38 గుంటల భూమి భూదాన్ యజ్ఞ బోర్డు తమకు సాగుచేసుకోవడానికి ఇచ్చారని దానిని కొంతమంది సొంతం చేసుకోవడానికి నకిలీ పత్రాలను సృష్టించి హల్‌చల్ చేస్తున్నారన్నారని , పలుకుబడి కలిగిన వ్యక్తుల అండతో యథేచ్ఛగా కబ్జాలకు తెర తీస్తున్నారని సాతిరి చిన్న వెంకయ్య కుమారుడు సాతిరి లక్ష్మీపతి ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో లక్ష్మీపతి , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ప్రివెన్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు బచ్చల రాంప్రసాద్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని సీతారాంపేట గ్రామంలో తమ తాతల కాలంలో అమ్మడానికి , కొనడానికి వీలు లేని భూమిని భూధాన్ యజ్ఞ బోర్డు సాగుచేసుకుని జీవించడానికి 38 గంటల భూమి ఇచ్చారన్నారు. ఆ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేసిన వ్యక్తులు భాదితులకు ఫోన్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. భూమిలో ఉన్న వృక్షాలను నరికారు. బోరు మోటారు కు వచ్చే విద్యుత్ సరఫరా రాకుండా చేశారన్నారు. తాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీనిపై త్వరలో జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ లో ఫిర్యాదు చేశామని అన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు అవతలి వారికి సహకరిస్తున్నారని అన్నారు. బాధితునికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# పడకేసిన పారిశుద్ధపై అధికారులు దృష్టి పెట్టాలి

**వనపర్తి, విశాల భారతి::** గ్రామాల్లో పరిశుభ్రత దోమల నివారణ పై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా రేవల్లి, గోపాల పేట మండలాల్లో పర్యటించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. రేవల్లి మండలంలోని పాత తండా, తల్పనూర్, నాగపూర్, బండ్రాయిపాకుల గ్రామాలను సందర్శించి డ్రైడే నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు కాలువల పూడిక ఎప్పటికప్పుడు తీస్తూ మురుగు నీరు సజావుగా పారే విధంగా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో బయట పడిఉన్న కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, మూతలు పడేయడం వల్ల వాటిలో నిలిచే కొద్దిపాటి వర్షం నీళ్లలో డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టి వాటి సంతానం వ్యాప్తి చెందిస్తాయన్నారు. అందువల్ల వాటిని లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గోపాల్ పేట మండలంలోని జడ్పి హైస్కూల్లో మొక్కలు నాటారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి సదుపాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేవల్లి మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఏపీఓ, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు అదనపు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.




# కుమార స్వామి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- ఎంసిపిఐ(యు) గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు కందికొండ కుమారస్వామి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అన్నారు.గురువారం వరంగల్ పట్టణంలో జరిగిన ప్రజా ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గుండె పోటు తో ఆకస్మికంగా మరణించడం విచారకరమన్నారు.ఈ మేరకు కందికొండ కుమారస్వామి చిత్రపటానికి స్టాలిన్ నగర్ లో మైదం శెట్టి రమేష్ ఎంసిపిఐ యు పార్టీ సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకవర్గాల అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి గీసుకొండ మండల ప్రాంతంలోని అనేక గ్రామాలతో పాటు వరంగల్ జిల్లాలో అలుపెరుగని ప్రజా పోరాటాలు చేశారని అన్నారు.ఎంసిపిఐ యు పార్టీని, బలోపేతం చేయడానికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆశయానికి కట్టుబడి నిరంతరం ప్రజల నోట్లో నాలుకల జీవించిన కుమారస్వామి ఆశయా సాధనకై కృషి చేస్తామన్నారు. ప్రస్తుత మతోన్మాద, అవకాశవాద తప్పుడు రాజకీయాలను ఎండకట్టడానికి ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్,గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్,కమిటీ సభ్యులు తాండ్ర కళావతి,పి. భాగ్యమ్మ,ఇస్లావత్ దశరత్ నాయక్, మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు గూడ లావణ్య,యం రాణి,ధార లక్ష్మి, పి.విజయలక్ష్మి,కే.సాలమ్మ, వెంకటాచారి,సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల సంరక్షణ, కట్టడికి చర్యలు

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి
- బ్లూ క్రాస్ హైదరాబాద్ సెంటర్ ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్



**పటాన్ చెరు,విశాలభారతి:**అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల సంరక్షణ, కట్టడికి బ్లూ క్రాస్ హైదరాబాద్ సంస్థ సహకారంతో ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని బ్లూ క్రాస్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుక్కల సంరక్షణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జంతు ప్రేమికురాలు అమలతో వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం, గాయపడ్డ కుక్కలకు చికిత్స, స్టెరిలైజేషన్, సంరక్షణ, తదితర అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల పైన సంస్థ బాధ్యులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల కట్టడికి ఇప్పటికే చర్యలు చేపట్టామని చైర్మన్ టిపిఆర్ తెలిపారు. రాబోయే రోజుల్లో బ్లూ క్రాస్ హైదరాబాద్ సంస్థ సహకారంతో వీధి కుక్కల సంరక్షణకు చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.

# దివ్యాంగులపై స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సరికాదు

- దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి
- టిఎండిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్

**పటాన్ చెరు,విశాలభారతి:**సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దివ్యాంగుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ టిఎండిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్మితా సబర్వాల్ వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. దివ్యాంగులు సమాజంలో అనేక రంగాలలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ఆయన తెలిపారు. స్మితా సబర్వాల్ మాటలు చట్టాలను, కోర్టు తీర్పులను తప్పు పట్టే విధంగా ఉన్నాయని ఆమె వ్యాఖ్యాలతో వికలాంగుల మనో భావాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముంబైకి చెందిన ప్రముఖ అంకాలజిస్ట్ సురేష్ అద్వానీ గురించి మీకు తెలుసా, ఉత్తమ పార్లమెంటీరియన్ అవార్డు పొందిన జైపాల్ రెడ్డి, సివిల్స్ మొదటి ర్యాంకర్ హీరా సింఘాల్, స్టిపెన్ హాకింగ్ గురించి మీకు తెలుసా అని ప్రశ్నించారు. వారందరు దివ్యాంగులే కదా అని గుర్తు చేశారు. ఉన్నతాధికారిగా కొనసాగుతున్న స్మితా సబర్వాల్ దివ్యాంగుల పట్ల చులుకగా మాట్లాడడం సరైంది కాదన్నారు. అనేకమంది దివ్యాంగులు సివిల్స్ లో ర్యాంకులు సాధించి పాలనలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చారని,మీ లాంటి ఐఏఎస్, ఐపీఎస్ లకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అందచందాలను చూసి ఉద్యోగాలు రావని, నైపున్యాన్ని చూసి పదవులు, ఉద్యోగాలు దక్కుతాయన్నారు. స్మీతా సబర్వాల్ తన వ్యాఖ్యాలను వెనక్కి తీసుకోవడంతో పాటు యావత్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలని రవికుమార్ డిమాండ్ చేశారు.



# మెదడువాపు నివారణకు టీకాలు

- **9 నెలల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ జెఈ వ్యాక్సినేషన్**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**దోమ కాటుతో వచ్చే వ్యాధుల్లో మెదడు వ్యాపు కూడా ఒకటి. దోమలు పందులను కుట్టిన తర్వాత మనుషులను కుడితే మెదడు వాపు వ్యాధి సోకుతుంది. మెదడు వాపు వ్యాధి నివారణకై 9 నెలల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ (జెఈ) వ్యాక్సినేషన్ వంద శాతం వేయించాలని వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. జేఈ వ్యాక్సినేషన్ లో బాగంగా మండల పరిధిలోని గున్గల్ లో శుక్రవారం టిఎస్ మోడల్ స్కూల్ లో 277, యాచారంలోని ఎంజెపి స్కూల్లో 950, యాచారం కేజీబీవీ స్కూల్లో 210 మందికి మొత్తం 1588 మంది విద్యార్థులకు వైద్యులు జెఈ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారి పేర్కొన్నారు. అనంతరం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 25 నుంచి వచ్చే నెల 15 వరకు 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ జేఈ వ్యాక్సిన్ వేయనున్నారని పేర్కొన్నారు. నేడు మండలంలోని అంగన్వాడి కేంద్రాల్లో తొమ్మిది నెలల నుంచి ఐదేళ్ల పిల్లలకు జెఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నారని తల్లిదండ్రులంతా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. క్యాంపెయిన్ మోడ్ లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో వ్యాక్సిన్ కార్యక్రమం వంద శాతం పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు.

# స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం

- **సీఈసీ , ఎమ్ఈసీ గ్రుపులలో బాలురకు స్పాట్ అడ్మిషన్లు**



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల , జూనియర్ కళాశాలలో 2024 25 విద్యా సంవత్సరానికి సీఈసీ , ఎమ్ఈసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నేడుఉదయం 9 గంటల నుంచి స్పాట్ అడ్మిషన్లు నాదర్ గుల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల కందుకూరు లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ అడ్మిషన్లు బాలురు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఒరిజినల్ టీ.సి, స్టడీ, కులదృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ మరియు ఆధార్ కార్డుతో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు, నాలుగు ఫోటోలతో స్పాట్ అడ్మిషన్ కు తీసుకురావాలని కోరారు.




# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు పట్టణం శాంతినగర్ కలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి ఘనంగా బోనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ విద్యార్థినీ, విద్యార్థులపై ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఇంతటి ఘనవిజయాన్ని అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. బోనాల పండుగ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయమైన దుస్తువులతో, పోతురాజు వేషాలతో చక్కని నృత్యాలతో అందరిని అలరించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తరపున ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదని ఎంపీపీ ఎస్ హెచ్ డబ్ల్యు దండు మైలారం ప్రధానోపాధ్యాయురాలు వెంకటేశ్వరి అన్నారు. పాఠశాల నుండి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులు అరుణ, ప్రదీప్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. బదిలీ అయిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ జిహెచ్ఎం గోవర్ధన్, ఉపాధ్యాయుడు నర్సింహ , పూజారి రమేష్ , రామకృష్ణ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులల్లో నాణ్యత పాటించాలి

- **కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి,విశాలభారతి:** ఆల్విన్ కాలనీ పరిధిలోని తులసి నగర్ కాలనీలో ముప్పై లక్షల రూపయులు నిధులతో నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్, యాదగిరి, సంగమేష్, మల్లేష్ గౌడ్, రమేష్, జనార్దన్, నవీన్ రెడ్డి, గుప్త, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రొఫెసర్ ఆచార్య వి.వి.బసవ రావు పదవీ విరమణ

- **రెండు రోజుల జాతీయ సదస్సు**

**సికింద్రాబాద్,విశాలభారతి:** ఓయూ టెక్నాలజీ కళాశాలలో సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య వి.వి. బసవరావు పదవీ విరమణ సందర్భంగా జాతీయ కాన్ఫరెన్స్ రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ సపరేషన్ ప్రాసెస్ అనే అంశంపై శుక్రవారం రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఓయూ ఓఎస్డీ ప్రో. రెడ్య నాయక్ హాజరైనారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. చింత సాయిలు మాట్లాడుతూ.ప్రో. వి.వి.బసవరావు తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 1997లో ఆచార్య బసవ రావు తో పాటే మేమంతా జాయిన్ అయ్యామని,బసవరావు టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి కీలక భూమిక పోషించిన ఆచార్య బసవ రావుని అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రో. వి.రమేష్ కుమార్ , మాట్లాడుతూ. కళాశాల కళాశాలకు ఎన్బీఏ అక్రిడిటేషన్ రావడంలో టెక్విప్ నిధులు రావడంలో కళాశాల ప్రిన్సిపాల్ గా స్తానంలో చేసిన సేవలను చేశారు అన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ ప్రెసిడెంట్ గా కరోనాకాలంలో 80 లక్షల రూపాయల రెవెన్యూ జనరేట్ చేయడం ఆచార్య వివి బసవరావు కె సాధ్యమైందన్నారు.ఈ సందర్భంగా ఆచార్య వి.వి. బసవరావు మాట్లాడుతూ. ఈ కళాశాలకు నాకు విడదీయరాని అనుబంధం ఉందని తెలిపారు. ఈ కళాశాల అంటే నాకు అమ్మ వంటిది అని తెలిపారు. 27 సంవత్సరాలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేస్తూ 27 పీహెచ్డీలను పూర్తి చేయించానని తెలిపారు. ఈ కళాశాల అభివృద్ధికి అన్ని విధాల నా వంతుగా సహకరించనని చెప్పారు.నేను ఇంత చేయడానికి కారణమైన నా కుటుంభనికి రుణపడి ఉంటాన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా ఆచార్య ఎస్ శ్రీను నాయక్ మరియు కోకన్వీనర్ గా డాక్టర్ వి .భాస్కర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బసవ రావు పూర్వ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది మరియు ఆచార్య వీ.వీ. బసవరావు కుటుంభ సభ్యులు ,మిత్రులు పాల్గొన్నారు.




# సువిధ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**కూకట్ పల్లి, విశాలభారతి:**భగత్ సింగ్ పార్క్ లో పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా ఆధార్ సెంటర్ ఏర్పాటు కేంద్ర తపాలా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన DCDP కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ తపాలా సంస్థ ద్వారా జీవిత బీమా ప్రమాద బీమా తో పాటు పుట్టిన ఆడపిల్లల భవిష్యత్తు కొరకు కన్య సువిధ పథకం కూడా అధిక వడ్డీ తో ఇస్తున్నందున పథకాలను ఉపయోగించు కోవాలని 750 రూ" తో 15 లక్షల ప్రమాద బీమా ఉంటుందని ప్రజలకు వినియోగించుకోవాలని సూచించడం జరిగింది



# టివివి సెమినార్ ను విజయవంతం చేయండి

- **పోస్టర్స్ విడుదల ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్, రామయ్య షెఫర్డ్**

**సికింద్రాబాద్ విశాలభారతి:**తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28 న ఆదివారం తల పెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ సర్ స్మరణలో "సమకాలీన భారతీయ సమాజం ముందున్న సవాళ్లు" అనే అంశంపై సెమినార్ కు సంబంధించిన పోస్టర్స్ ను శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ ఎదుట విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొ. రామయ్య షెఫర్డ్ మాట్లాడుతూ. ప్రొ. జయశంకర్ సార్ ఆలోచన విధానంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఆయన ఆలోచన విధానం,సిద్ధాంత పరిజ్ఞానం ఈ సమకాలీన పరిస్థితులలో అత్యంత అవసరమని తెలియజేశారు. విద్యా బోధన, సమాజ మార్పు రెండు భిన్నమైనవి కాదని వాటి జోడింపు తో యూనివర్సిటీలు జ్ఞాన బండాగారాలుగా వెలుగొందాలని తెలియజేశాడు. తెలంగాణ విద్యావంతుల వేదిక తెలంగాణ ఆవిర్భావ మలిదశ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించిందని, దాని పాత్ర జ్ఞానవంతమైన సమాజం కోసం మరింత అవసరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మరొక అతిథి టీవీవీ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి అంకుష్ చే రణ్ మాట్లాడుతూ. ఈనెల 28 న ఆదివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సెమినార్ కి ముఖ్య అతిథిగా ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న వైర్ పత్రిక సీనియర్ ఎడిటర్ అర్ఫా ఖనుమ్ షేర్వాణీ Arfa Khanum Sherwani హాజరవుతున్నారని, తెలంగాణ సమాజ విద్యావంతులు అధిక సంఖ్యలో పాల్గొనీ, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీవీవీ హైదరాబాద్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఇనప ఉపేందర్ తో పాటు యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ పరంధాములు, డాక్టర్ జై భీమ్ తిరుపతి, డాక్టర్ సోమేశ్వర్, డాక్టర్ రంజిత్, డాక్టర్ ఆర్.ఎన్. శంకర్ పాల్గొన్నారు.



# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

- **రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం**
- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**విద్యారంగాన్ని రాష్ట్ర బడ్జెట్ లో రేవంత్ సర్కార్ విస్మరించిందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ ,అధ్యక్షుడు బోడ వంశీ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం బస్సు డిపో ఎదురుగా ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు బోడ వంశీ, కార్యదర్శి ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% ఇది గత బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ అని గత బడ్జెట్ లో విద్యారంగానికి రూ. 21,389 కోట్ల కేటాయించిందని అన్నారు. ప్రస్తుతం రూ . 21,292 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ భావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని , దాని ఊసు ఈ బడ్జెట్లో లేదన్నారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు. దాని గురించి చర్చే లేదన్నారు. యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుందో ప్రభుత్వం చెప్పాలన్నారు . వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ రూ. 200 కోట్లు రూ .300 కోట్లు పలహారం పంచినట్లు పంచారనీ విమర్శించారు. ఏం 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3% నిధులు మాత్రమే కేటాయించారన్నారు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికినిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగానికి అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, రాకేష్, రాకేష్, ముబీన్, లక్ష్మణ్ కమిటీ సభ్యులు సందీప్, శివ, సైదులు, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు



# సిల్వర్ డెల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**విశాలభారతి, చేవెళ్ల:**చేవెళ్ల మండల కేంద్రంలోని ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో పేరెంట్స్ ను మోసం చేస్తున్న స్కూల్ యాజమాన్యం పాఠశాల యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ స్థానిక సిల్వర్ డే స్కూల్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి సిల్వర్ స్కూల్ పైన ఈ మధ్యనే పత్రికలలో వచ్చిన నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలకు వెళ్లి ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు తదితర విషయాలపై స్కూల్ యాజమాన్యాన్ని వివరణ కోరడం జరిగింది. చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ హై స్కూల్ కు ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు లేకపోయినప్పటికీ సిల్వర్ డెల్ ఇంటర్నేషనల్ స్కూల్ అని పేరెంట్స్ ను విద్యార్థులను మోసం చేసి అడ్మిషన్లు తీసుకొని వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. అలాగే పాఠశాలలో మౌలిక వసతులకు సంబంధించి ఎలాంటి సదుపాయాలు లేవని అర్హత పొందిన ఉపాధ్యాయులు లేరని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలలు లేవు విద్యార్థుల సంఖ్యకనుగుణంగా క్రీడా ప్రాంగణం లేదు అయినప్పటికీ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో మోసం చేస్తున్నటువంటి యాజమాన్యంపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంఈఓ వివరణ కోరగా స్టేట్ సిలబస్ ఉందని స్టేట్ సిలబస్ సంబంధించిన ఈటీఆర్ సబ్మిట్ చేశారని అన్నారు. కాబట్టి సిల్వర్ డే స్కూల్ యాజమాన్యం కాసులకు కక్కుర్తి పడి విద్యార్థుల, తల్లిదండ్రుల జీవితాలతో ఆడుకుంటుందని కాబట్టి వెంటనే పాఠశాల యాజమాన్యం పై చీటింగ్ కేసు నమోదు చేయాలని అన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, తేజ, మని, గురు చరణ్, తదితరులు పాల్గొన్నారు.




# సన్మానం పొందిన ఉపాధ్యాయులు

**విశాలభారతి, చేవెళ్ల:** చేవెళ్ల మండల కేంద్రంలోని దుద్దాగు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లోని నూతనంగా వచ్చిన కుమార్ ప్రధానోపాధ్యాయునికి మరియు ప్రాథమిక పాఠశాల లో పనిచేసి ఇతర పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పర్మేష్ కుమార్, ప్రవీణ్ కుమార్ లకు పూలమాల శాలువాతో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ గూడెం సురేందర్ వచ్చారు. ప్రభుత్వ పాఠశాలలోని అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ రాజకుమార్, ఆశ వర్కర్ అమృత మనీలా బిజెపి బూత్ అధ్యక్షుడు, గూడెం సత్తయ్య.యువజన సంఘం నాయకులు గూడెం నవీన్ గూడెం యాదగిరి దొడ్ల శ్రీనివాస్ గూడెం భీమయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# అదనపు కలెక్టర్‌ను కలిసిన బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్

- **అనాలోచితంగా నిలిపివేసిన రిజిస్ట్రేషన్ లపై విచారణ చేయాలి**
- **కబ్జా కాకుండా కాపాడాలి**

**బోడుప్పల్,విశాలభారతి:**బోడుప్పల్ నగరపాలక సంస్థ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ విభాగం) విజయేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బోడుప్పల్లో ఉన్నటువంటి పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా గత ప్రభుత్వంలో అనాలోచితంగా నిలిపివేసిన రిజిస్ట్రేషన్ లపై విచారణ చేసి వాటిని పట్టా భూములుగా గుర్తించి వెంటనే రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా బోడుప్పల్ లో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటి పరిరక్షణకై హద్దులు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి చెందుతున్న బోడుప్పల్లో, భవిష్యత్తులో రహదారులకు ఇబ్బంది లేకుండా మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా వాటిని కూడా గుర్తించి, వాటికి హద్దులు ఏర్పాటు చేసి, కబ్జా కాకుండా కాపాడాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ waqf board సమస్యపై ఇప్పటికే మేము ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని, సీసీఎల్ఏ నుండి ఉత్తర్వుల కొరకు వేచి చూస్తున్నామని తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చందర్ గౌడ్ , కుంభం కిరణ్ కుమార్ రెడ్డి , చీరాల నరసింహ మరియు సీనియర్ నాయకులు కృపా సాగర్ జంగారెడ్డి పాల్గొన్నారు

# 'మిస్టర్ బచ్చన్' సాంగ్ రిలీజ్



మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' మ్యూజిక్ ప్రమోషన్లు ఫస్ట్ సింగిల్ సితార్‌కు అద్భుతమైన రెస్పాన్స్ తో చార్ట్ బస్టర్ నోట్ లో ప్రారంభమయ్యాయి. ఈ రోజు, మేకర్స్ సెకండ్ సింగిల్ రెప్పల్ డప్పుల్‌ను విడుదల చేశారు, ఇది ఫస్ట్ సింగిల్‌కి చాలా డిఫరెంట్ గా వుంది. రెప్పల్ డప్పుల్ హైలీ ఎనర్జిటిక్ బీట్ లతో కూడిన కంప్లీట్ మాస్ నంబర్. మ్యూజిక్ కంపోజిషన్, ట్యూన్ లో ఈ మాస్ నంబర్‌ను మ్యాసీ బ్లాక్‌బస్టర్‌గా మార్చేలా కంపోజ్ చేశారు మిక్కీ జె మేయర్. ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా వుంది. సింగర్స్ అనురాగ్ కులకర్ణి, మంగ్లీ తమ స్పెషల్ వోలక్స్ తో ఎక్స్ ట్రార్డినరీ గా పాడారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ ఈ ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ నంబర్ బీట్ లను పెర్ఫెక్ట్ గా మ్యాచ్ చేశాయి. ఇది ప్రతి మాస్ పార్టీ ప్లేలిస్ట్‌లో ఉండబోతోంది. రవితేజ, భాగ్యశ్రీ బోర్సే డ్యాన్స్ ఫ్లోర్ ని ఆదరగొట్టారు. ఇన్ఫెక్షియస్ ఎనర్జీ తో, వైబ్రెంట్ స్పేస్ లో సెట్ చేయబడిన డ్యాన్స్ నంబర్ డైనమిక్ బీట్ లతో అదిరిపోయింది. రవితేజ స్మార్ట్ గా కనిపించగా, భాగ్యశ్రీ బోర్సే తన మాస్ స్టెప్పులు, గ్లామర్‌తో ఆకట్టుకుంది. ఈ మాస్ బ్లాక్ బస్టర్ కు భాను మాస్టర్ అమెజింగా కొరియోగ్రఫీ చేశారు.



# 29న 'డబుల్ ఇస్మార్ట్' థర్డ్ సింగిల్ రిలీజ్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌ల డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ మ్యూజిక్ ప్రమోషన్‌లు బ్లాక్‌బస్టర్ నోట్‌లో స్టార్ట్ అయ్యాయి. ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్ కి థంపింగ్ రెస్పాన్స్ వచ్చింది. సెకెండ్ సింగిల్ మార్ ముంత చోడ్ చింత బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. డబుల్ ఇస్మార్ట్ థర్డ్ సింగిల్ క్యా లఫ్డా జూలై 29న రిలీజ్ కానుంది. రామ్, కావ్యా థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీని వండర్ ఫుల్ గా ప్రజెంట్ చేసిన అనౌన్స్మెంట్స్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్ గా వుంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం సమకూర్చారు. సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ అందించారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# తాప్సీ పెళ్లిని అంత లైట్ తీసుకుంటుందా?



ప్రతీ ఒక్కరి జీవితంలో వివాహానిక ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ప్రతీ మగాడు, మహిళ జీవితంలో అది సెకెండ్ ఇన్నింగ్స్ . అప్పటి వరకూ లైఫ్ ఒకలా సాగితే అప్పటి నుంచి మరోలా ముందుకెళ్తుంది.అందుకే వివాహ తేదీని ఏ ఒక్కరూ మర్చిపోరు. జన్మంతా గుర్తిండిపోయే తేదీ. పుట్టిన తేదీలైనా మర్చిపోతు న్నారేమోగానీ.. వివాహ తేదీలు మాత్రం ఈ జనరేషన్ లో ఎవరూ మర్చిపోవడం లేదు. అంతే కాదు మ్యారేజ్ డేని అంతే గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఇక సెలబ్రిటీల విషయానికి వస్తే విదేశాలకు చెక్కేసి మరీ ఇలాంటి డేట్లు సెలబ్రేట్ చేసుకుంటారు. ఇలాంటి వాటికి వయసుతో సంబంధం ఉండదు కాబట్టి! లైఫ్ ని ఆ ఒక్క రోజులో మరింత సంతోషంగా ఉండేలా చూసుకుంటారు. అంత ప్రాధాన్యత పెళ్లితేదికి ఉంది. అయితే అలాంటి పెళ్లి తేదీనే మర్చిపోయింది తాప్సీ. అవును ఈ విషయం స్వయంగా ఆమె వెల్లడించింది. వివరాల్లోకి వెళ్తే `ఖేల్ ఖేల్ మే` ప్రచారం ముగించుకుని తిరిగొస్తున్న సమయంలో ఓ ఫోటో గ్రాఫర్ సడెన్ గా ఆమెకి శుభాకాంక్షలు చెప్పాడు. దీంతో తాప్సీ ఆశ్చర్యపోయింది. అదేంటి మూవీ రిలీజ్ కాక ముందే హిట్ అయిందా? అందుకే విషెస్ చెబుతున్నావా? అంది. దానికి అతడు అంతుకు కాదు మ్యాడం. మీకు పెళ్లి శుభాకాంక్షలు చెబుతున్నా? అన్నాడు. అది విన్న తాప్సీ ఓ హో పెళ్లి గురించి చెబుతున్నావా? నాకు పెళ్లి అయిందన్న విషయాన్ని నేనే మర్చిపోయాను` అంది. దీంతో ఆ ఫోటో గ్రాఫర్ షాక్ అయ్యాడు. పెళ్లి తేదీ మర్చిపోయావా? అన్నట్లు ఓ రకమైన ఎక్స్ ప్రెషన్ తో ఆమె వెంట పడి ఫోటోలు తీయడం కూడా వృద్ధా అనుకున్నాడో ఏమో అక్కడ నుంచి వెళ్లిపోయాడు. దీంతో నెట్టింట నెటి జనులు `చూసారా తాప్సీ పెళ్లి తేదీ కూడా మర్చిపోయింది. ఈవిడ దృష్టిలో పెళ్లికి అంత విలువ ఉంది? అంటూ కామెంట్లు పెడుతున్నారు. డెన్మార్క్ కి చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియస్ బెని మార్చిలో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.

# కమిటీ కుర్రోళ్ళు' లాంటి మంచి చిత్రాన్ని ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు

.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సిద్దు జొన్నలగడ్డ



నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు యదు వంశీ దర్శకుడు. అంతా కొత్త వారితో చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికీ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. ఇది వరకు రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా శుక్రవారం నాడు ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో.. సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. 'నన్ను పిలిచి ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగమయ్యేలా చేసిన నిహారిక గారికి థాంక్స్. ఇది చిన్న చిత్రం కాదని అర్థమైంది. అసలు చిన్న సినిమా, పెద్ద సినిమా అనేది ఉండదు. ఓ సినిమాకు తక్కువ ఖర్చు పెడతాం.. ఎక్కువ ఖర్చు పెడతామంతే. ఇది చాలా పెద్ద బడ్జెట్ తో తీసిన పెద్ద సినిమాలా కనిపిస్తోంది. విజువల్స్ బాగున్నాయి. ఇలా కొత్త వారితో ఇంత మంచిగా చిత్రాన్ని తీయడం అంటే మామూలు విషయం కాదు. యదు గారికి ఇది మొదటి సినిమాలా అనిపించడం లేదు. సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. నిహారిక గారు మల్టీ టాలెంటెడ్. నటిస్తున్నారు.. నిర్మిస్తున్నారు.. షోలు చేస్తున్నారు. ఆమెకు ఈ చిత్రం పెద్ద హిట్ అయి భారీ లాభాల్ని తెచ్చి పెట్టాలి. ఇలాంటి మంచి చిత్రాలు వస్తే ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు.. పెద్ద హిట్ చేస్తారు' అని అన్నారు. నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. 'షూటింగ్ ఉన్నా కూడా పిలిచిన వెంటనే వచ్చిన సిద్దు గారికి థాంక్స్. మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేష్ గారు లేకపోతే సినిమా ఇక్కడి వరకు వచ్చేది కాదు. టీం అంతా కలిసి కష్టపడి సినిమా చేశాం. మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరూ బెస్ట్ ఇచ్చారు. అందరికీ థాంక్స్. కమిటీ కుర్రోళ్ళు అంతా కూడా మూడేళ్లు సినిమా కోసం పని చేస్తూనే ఉన్నారు. అందరూ వారి వారి పాత్రలకు ప్రాణం పోశారు. ఆగస్ట్ 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

# "డీమాంటీ కాలనీ 2" ట్రైలర్ రిలీజ్



బ్లాక్ బస్టర్ హారర్ థ్రిల్లర్ డీమాంటీ కాలనీకి సీక్వెల్ గా రూపొందిన సినిమా డీమాంటీ కాలనీ 2. ఈ సినిమాలో అరుల్ నిధి, ప్రియ భవానీ శంకర్ జంటగా నటిస్తున్నారు. అన్తి జాస్కెలైనెన్, సెరింగ్ డోర్జీ, అరుణ్ పాండియన్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రాజ్ వర్మ ఎంటర్ టైన్మెంట్ మరియు శ్రీ బాలాజీ ఫిలింస్ సంయుక్తంగా తెలుగులో విడుదల చేస్తున్నారు. దర్శకుడు అజయ్ ఆర్ జ్ఞానముత్తు రూపొందించిన డీమాంటీ కాలనీ 2 సినిమా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ రోజు ఈ చిత్ర ట్రైలర్ ను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా ఉందన్న ఆర్జీవీ చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. డీమాంటీ కాలనీ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - డీమాంటీ ఇంట్లో అనూహ్యమైన ఘటనలు జరుగుతుంటాయి. ఆ ఇంట్లో నుంచి బయటకు వచ్చిన చైన్ తిరిగి ఆ ఇంటికే ఎలాగోలా చేరుతుంటుంది. ఈ ఇంట్లో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు వెళ్లిన వారు చనిపోతుంటారు. ఓ సందర్భంలో ప్రధాన పాత్రధారులంతా ఆ ఇంట్లోకి వెళ్తారు. వారికి అక్కడ నమ్మలేని, భయంకర ఘటనలు ఎదురవుతాయి. డీమాంటీ ఇంట్లో ఉన్న ఆ శక్తి ఏంటి, దాని నుంచి ఎలా ప్రాణాలు కాపాడుకున్నారు అనేది ట్రైలర్ లో గూస్ బంప్స్ తెప్పించేలా చూపించారు దర్శకుడు అజయ్ ఆర్ జ్ఞానముత్తు.

# కన్నడ బ్యూటీ ఆషికా రంగనాథ్



తెలుగు లో ఈ అమ్మడు నా సామి రంగ సినిమాలో నటించింది. నాగార్జున కు జోడీగా నటించిన ఈ అమ్మడు ఆకట్టుకుంది. అయితే సినిమా కమర్షియల్ గా నిరాశ పరచడంతో టాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ ఈ అమ్మడిని పట్టించుకోలేదు. అయితే కన్నడం లో మాత్రం ఈ అమ్మడి జోరు కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం మూడు నాలుగు సినిమాలతో బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. తాజాగా మరోసారి నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన అందమైన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షించి వైరల్ అవుతున్నాయి. బ్లూ జీన్స్ మరియు వైట్ టాప్ ధరించిన ఆషికా రంగనాథ్ కవ్వించే చూపులతో చూపు తిప్పుకోనివ్వడం లేదు. కనిపించి కనిపించకుండా నడుము అందాన్ని చూపిస్తూ స్వీట్ అండ్ క్యూట్ అనిపించేంత అందం ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తె నా సామి రంగ సినిమాతో కాకుండా ఒక మంచి హిట్ సినిమాతో టాలీవుడ్ లో అడుగు పెట్టి ఉంటే కచ్చితంగా టాప్ స్టార్ గా ఎదిగి ఉండేది. నాగార్జున వంటి సీనియర్ హీరో తో సినిమా ను చేసిన ఈ అమ్మడికి టాలీవుడ్ లో యంగ్ హీరోలు పెద్దగా కోరుకోవడం లేదని తెలుస్తోంది. ముందు ముందు అయినా ఈ అమ్మడు టాలీవుడ్ లో బిజీ అవ్వాలని కొందరు కోరుకుంటున్నారు.



# 'తిరగబడరసామీ' టైటిల్ సాంగ్ రిలీజ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథా నాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్ ని ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమాపై క్యూరియాసిటీ ని పెంచాయి. తాజాగా 'తిరగబడరసామీ' టైటిల్ సాంగ్ ని రిలీజ్ చేశారు మేకర్స్. కంపోజర్ జెబి ఈ సాంగ్ ని పవర్ ఫుల్ గా ట్యూన్ చేశారు. సాయి చరణ్, లోకేశ్వర్ ఈదర, చైతు సత్సంగి వోకల్స్ ఎనర్జిటిక్ గా వున్నాయి. సుద్దాల అశోక్ తేజ చాలా పవర్ ఫుల్ లిరిక్స్ అందించారు. ఈ సాంగ్ లో తరుణ్ తరుణ్ మాస్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్ లో కనిపించారు. సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్ తో పాటు ఒక స్పెషల్ సాంగ్ లో అలరించబోతుంది. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘు బాబు, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు.

# నటి పావల శ్యామలకు సాయి దుర్గ తేజ్ ఆర్థిక సాయం



మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ తన గొప్ప మనసుని మరోసారి చాటుకున్నారు. ఈ సుప్రీమ్ హీరో తాజాగా ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్‌కు విరాళం అందించడమే కాకుండా.. ఆ సంస్థ ద్వారా దీనస్థితిలో ఉన్న నటి పావలా శ్యామలకు ఆర్థిక సాయాన్ని అందించారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి పావలా శ్యామలకు ఆ ఆర్థిక సాయం అందేలా చేశారు. ఈ క్రమంలో ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మెంబర్స్ కలిసి ఇలా ఆమెకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. సాయి దుర్గ తేజ్ ఇచ్చిన మాటను గుర్తు పెట్టుకుని ఇలా ఆర్థిక సాయాన్ని అందించడంతో నటి పావలా శ్యామల ఎమోషనల్ అయ్యారు. తన ధీనస్థితి గురించి చెబుతూ కన్నీరు మున్నీరు అయ్యారు. ఇలాంటి పరిస్థితులో సాయి దుర్గ తేజ్ తనను గుర్తు పెట్టుకుని మరీ సాయం చేయడం గొప్ప విషయమని ఎమోషనల్ అయ్యారు. ఇక సాయి దుర్గ తేజ్ తో వీడియో కాల్ లో నటి పావలా శ్యామల మాట్లాడుతూ కన్నీరు పెట్టేసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటామని సాయి దుర్గ తేజ్ భరోసానిచ్చారు. అందరూ సాయం చేస్తారని, తోడుగా ఉంటారని హామీ ఇచ్చారు. 'యాక్సిడెంట్ జరిగినప్పుడు.. మీరు బాగుండాలని, ఏమీ కాకూడదని ఆ దేవుడ్ని ప్రార్థించానంటూ నటి పావల శ్యామల చెబుతూ కన్నీరు పెట్టుకున్నారు. ఆమె ప్రేమకు, మాటలకు సాయి దుర్గ తేజ్ ఎమోషనల్ అయ్యారు. ఈ క్రమంలోనే చిరంజీవి గారు చేసిన ఆర్థిక సాయాన్ని కూడా నటి పావల శ్యామల గుర్తు చేసుకున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.